
# వెతికి మరీ ప్రభుత్వ సాయం!

**తణుకు-నవభూమి:** దువ్వ గ్రామానికి చెందిన నందివాడ ఏసమ్మ 14 ఏళ్ల క్రితం భర్తను కోల్పోయింది.. కుమారుడు మానసిక వైకల్యంతో సరిగా నడవలేదని, మాట్లాడలేని పరిస్థితి. పింఛను కూడా రావడం లేదు. ఈ నెల 15న పశ్చిమగోదావరి జిల్లా తణుకు పర్యటనకు వెళ్లిన సీఎం చంద్రబాబుకు ఏసమ్మ తన గోడు చెప్పుకొంది.
తన కుమారుడికి కనీసం దివ్యాంగ పింఛన్ మంజూరు చేయాలని కోరింది. దీంతో సీఎంఆర్ఎఫ్ నిధుల నుంచి రూ.లక్ష ఆమె బిడ్డ పేరున డిపాజిట్ చేయాలని సీఎం అక్కడికక్కడే కలెక్టర్‌కు ఆదేశాలు ఇచ్చారు. మహిళ నుంచి దరఖాస్తు లేకున్నా, ఏసమ్మ వివరాలు లేకపోయినా సీఎంను కలిసిన ఆమె ఫొటో ఆధారంగా రెవెన్యూ, పోలీసు అధికారులు వివరాలు సేకరించారు.
రూ.లక్ష చెక్‌ను గురువారం కలెక్టర్ నాగరాణి, జేసీ రాహుల్‌కుమార్ రెడ్డి భీమవరంలోని కలెక్టర్ కార్యాలయంలో ఏసమ్మ, ఆమె కుమారుడికి అందజేశారు. సీఎం చంద్రబాబు చేసిన సహాయం ఎన్నటికీ మరువలేమని ఏసమ్మ పేర్కొన్నారు. పింఛన్ మంజూరుకు, ఇంటి స్థలం కేటాయించి, ఇల్లు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని ఆమెకు కలెక్టరు భరోసా ఇచ్చారు.



## విద్యాసంస్థల బస్సులపై 8 కేసులు నమోదు



**దెందులూరు మార్చి 20 నవభూమి :** ఉప రవాణా కమిషనరు షేక్.కరీమ్ ఆదేశాల మేరకు బుధవారం ఏలూరు జిల్లాలోని పలు విద్యా సంస్థల బస్సులను మోటారు వాహనాల తనిఖీ అధికారులు తనిఖీ చేశారు. ఫిట్నెస్, పొల్యూషన్, డ్రైవింగ్ లైసెన్స్, వాహన భీమా తదితర వాటిని పరిశీలించి, 8 బస్సులపై కేసులు నమోదు చేసినట్లు డీటీసీ కరీమ్ తెలిపారు. ఈ తనిఖీల్లో వాహనాల తనిఖీ అధికారులు ఎస్.బి.శేఖర్, వై.సురేష్ బాబు, వై.ఎస్.వై.కళ్యాణి పాల్గొన్నారు.ఉప రవాణా కమిషనరు, ఏలూరు జిల్లా, ఏలూరు.

## చేయూత ద్వారా క్యాన్సర్ బాధిత మహిళకు ఆర్థిక సహాయం బియ్యం నిత్యావసర వస్తువుల పంపిణీ



**దెందులూరు మార్చి 20 నవభూమి :** ప్రార్థించే పెదవులు కన్నా సహాయం చేసే చేతులు మిన్న అనే మదర్ తెరిసా నినాదంతో పేదవారు సైతం తనకున్న దాంట్లో కష్టాల్లో ఉన్న తోటి వారికి సహాయం చేయవచ్చు అనే ఉద్దేశంతో ప్రతి నెల ఒక పేద కుటుంబానికి చేయూత ద్వారా12,000 రూపాయలతో పాటుగా బియ్యం. ఆయిల్ నిత్యవసర సరుకులను అందించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చేయూత సంస్థ సభ్యులు మేకా లక్ష్మీనారాయణ. తాతా సూరిబాబు. ఏనుగు రామకృష్ణ అన్నారు. గురువారం దెందులూరు మండలం గోపన్నపాలెం గ్రామపంచాయతీ పరిధిలో క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న పోతురాజు దేవమణి కుటుంబానికి రూ 12 వేల రూపాయలు నగదు బియ్యం .మరియు నిత్యవసర సరుకులను చేయూత కమిటీ సభ్యులు పరసా నాగార్జున. మరీదు లక్ష్మీనారాయణ. వేమూరి రాజేంద్ర. సాయి శ్రీనివాస్. అనసూయ శ్రీనివాస్ లతో కలిసి బాధిత కుటుంబానికి నగదు నిత్యాసర సరుకులు బియ్యాన్ని చేయూత సభ్యులు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న మహిళ దేవమణీ కి అందజేశారు.


## షుగర్ ఫ్యాక్టరీ కార్మికులను ఆదుకోండి

### అసెంబ్లీలో ప్రభుత్వానికి ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి విజ్ఞప్తి



**నెల్లూరు,మార్చి 20,( నవభూమి):** :కోవూరులో 124 ఎకరాల్లో ఉన్న షుగర్ ఫ్యాక్టరీలో పనిచేసిన కార్మికులకు ఆదుకో వాల్సిన అవసరం ఉందని.. అసెంబ్లీలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి గళంవిప్పారు. గురు వారం అసెంబ్లీలో ఆమె కోవూరు షుగర్ ఫ్యాక్టరీ అంశంపై మాట్లా డారు.షుగర్ ఫ్యాక్టరీ కార్మికులను ఆదుకుని, వారికి రావాల్సిన బకాయిలు చెల్లించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.కోవూరు షుగర్ ఫ్యాక్టరీలో గతంలో మూడు వేల మంది కార్మికులు పనిచేసే వారన్నారు.వారిలో చాలామంది ఇప్పటికే మరణించారని చెప్పారు. పనిచేసిన కార్మికుల జీతాల బకాయిలు రూ.20 కోట్ల వరకు ఉన్నాయ న్నారు.ఆరు సార్లు ఎమ్మెల్యే అని చెప్పుకుతిరిగే మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి కమిషన్ల కోసం కార్మికుల బకాయిలు చెల్లించకుండా నిలిపివేశారని విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో కార్మికుల బకాయిలు చెల్లించి వారిని ఆదుకోవాలన్నారు. అదేవిధంగా 124 ఎకరాల షుగర్ ఫ్యాక్టరీ భూములను సద్వినియోగం చేసుకుని ఆదాయం పెంచుకునే వీలుందని, ఇప్పటికే ఈ విషయాన్ని మంత్రి దృష్టికి తెచ్చామన్నారు.కోవూరు నియోజ కవర్గంలోని ఇఫ్కో కిసాన్ సెజ్‌లో వేలాది ఎకరాల భూమి అందుబాటులో ఉందని,ఇందులో సరైన మౌలిక సదుపాయాలు లేక కంపెనీలు సరిగా రావడం లేదన్నారు.సెజ్‌లో సదుపాయాలు కల్పిస్తే పరిశ్రమలు తరలివచ్చి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు అందుతాయని,ప్రభుత్వం ఈ అంశాలపై దృష్టి సారించి సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

## పిఫోర్ సర్వేపై నేడు గ్రామ సభలు నిర్వహించాలి: ఎంపిడిఓ



**మాడుగుల మార్చి 20 నవ భూమి :** మాడుగుల : మండలం లోని అన్ని గ్రామ పంచాయితీలలో నేడు గ్రామ సభలు నిర్వహించాలి అని ఎంపిడిఓ కె.అప్పారావు గురువారం అన్ని పంచాయితీలను ఆదేశించారు. గ్రామ పంచాయితీ లలో అందరికీ తెలిసేలా దండోరా , ప్రచారం , వ్రాత పూర్వక నోటీసులు అందజే యాలన్నారు. అలాగే సర్వే వివరాలను సిస్టమ్ లో డౌన్లోడ్ చేసుకొని గ్రామ పంచాయతీ లో ప్రదర్శించాలన్నారు. అభ్యంతరాలు ఉంటే పరిష్కరించాలన్నారు. ఈ నెల 24 న ప్రచురణ ఉంటుందని ఆయన తెలిపారు.

## 30వ తేదీ నుండి ఏప్రియల్ 4వ తేదీ వరకు

# శ్రీ పాటిమ్మ తల్లి అమ్మవారి ఉత్సవాలు

◆ వైభవంగా యలమర్తి వారి ఆడపడుచు శ్రీ పాటిమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవాలు
◆ దేవస్థానం చైర్మన్ యలమర్తి శ్రీనివాస్ హేమలత దంపతులు





**దెందులూరు మార్చి 20 నవభూమి :** దెందులూరు మండలంలోని అత్యంత ప్రసిద్ధి చెందిన సంతాన లక్ష్మిగా పేరుపొందిన పెరుగు గూడెం గ్రామ దేవత యలమర్తి వారి ఆడపడుచు గ్రామ దేవత శ్రీ పాటిమ్మ పేరంటాలమ్మ తల్లి అమ్మవారి ఉత్సవాలను ఈనెల 30వ తేదీ నుండి ఏప్రిల్ నాలుగో తేదీ వరకు ఐదు రోజులపాటురోజులపాటు పెరుగుగూడెం. చల్ల చింతలపూడి తిమ్మనగూడెం గ్రామాల మధ్య వెలసిన గ్రామ దేవత యలమర్తి వారి ఆడపడుచు శ్రీ పాటిమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవాలను అంగరంగ వైభవంగా కనుల పండుగగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని చల్ల చింతలపూడి గ్రామ లో వేంచేసియున్న శ్రీ పాటిమ్మ పేరంటాలమ్మ తల్లి దేవస్థానం చైర్మన్. పెరుగుగూడెం గ్రామ మాజీ సర్పంచ్ యలమర్తి శీను బాబు శ్రీమతి హేమలత దంపతులు తెలిపారు. ఈ ఉత్సవాలను పెద్ద స్థాయిలో సంప్రదాయబద్ధంగా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని ఉగాది సందర్భంగా 30వ తేదీన పాటిమ్మ తల్లి ఉత్సవాలు ప్రారంభించగా 31వ తేదీన గ్రామ దేవత పుట్టిన గ్రామమైన యలమర్తి వారి ఆడపడుచు కావడంతో పెరుగు గూడెం గ్రామం నుండి 108 మంది ముత్తయిదువులతో కలశాలను శిరస్సుపై ధరించి బ్యాండు సన్నాయిలతో మంగళ వాయిద్యాలతోగ్రామోత్సవంవం చేస్తూ భారీ ఊరేగింపుగా శ్రీ పాటిమ్మ తల్లి అమ్మవారికి జలాభిషేకం నిర్వహించి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహిస్తామని తెలిపారు. మూడవ తేదీన శ్రీ పాటమ్మ తల్లి అమ్మవారి దేవస్థానం ఆవరణలో నిప్పుల గుండం ఏర్పాటు చేసి అగ్నిగుండం నిర్వహించడం జరుగుతుందని నాలుగో తేదీన వేలాది మంది భక్తులకు శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఆల ఆవరణలో అన్నదానం నిర్వహించడం జరుగుతుందని శ్రీ పాటిమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ యలమర్తి శ్రీనివాసరావు శ్రీమతి హేమలత దంపతులు తెలిపారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించండి

◆ శాసనమండలిలో గళం విప్పిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



**నెల్లూరు,మార్చి 20,(నవభూమి):** నిరుద్యోగ యువతను ఆదుకోవడానికి నూతన పరిశ్రమల్లో ఏర్పాటు చేసి.. ఎక్కువ శాతం స్థానికులకే ఉపాధి అవకాశాలు కల్పించాలని.. స్థానికులకు ఉద్యోగ కల్పనతో పాటు ఉద్యోగ భద్రత కూడా ఉండాలని.. వారందరికీ కనీసం వేతనం అందే విధంగా చర్యలు తీసుకోవాలని శాసనమండలిలో ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.ఏపీ శాసనమండలి సమావేశాల్లో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడారు రాష్ట్ర తలసరి ఆదాయం,కొనుగోలు,జి ఎస్ డి పి పెరగడం ఎంతో సంతోషం అని,దీనికి కారణం 2006వ సంవత్సరం లో దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విశాఖపట్నం,శ్రీ సిటీ,కృష్ణపట్నం సెజ్ లను తీసుకొని వచ్చారని గుర్తు చేశారు.పరిశ్రమల స్థాపనకు అనువుగా ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో దివంగత నేత రాజశేఖర్ రెడ్డి రెండు పోర్టులను తీసుకువచ్చి,ఏపీని అభివృద్ధి వైపు పరుగులు పెట్టించారని తెలిపారు.గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏపీని పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చేసేందుకు నాలుగు పోర్టులను ప్రారంభించారన్నారు.ఇలా ఆంధ్రప్రదేశ్లో విప్లవాత్మకమైన మార్పులు దివంగత నేత రాజశేఖర్ రెడ్డి,మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో మాత్రమే జరిగాయని కొనియాడారు.అలాగే విద్య, వైద్యం, రెండు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అన్ని విధాల ముందుకు పోతుందని వైయస్ జగన్మోహన్ రెడ్డి భావించి, విలేజ్ హెల్త్ క్లినిక్ లు,గ్రామ వార్డు సచివాలయాలు,17 నూతన వైద్య కళాశాలలు, ఇలా అనేక మార్పులు తీసుకురావడంతో ప్రజల జీవన ప్రమాణాలు కూడా మెరుగుపడి పరిశ్రమలు రావటానికి అనువైన వాతావరణం ఏర్పడిందన్నారు.అంతకుముందు ప్రభుత్వాల కంటే వైయస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో ఎక్కువ పెట్టుబడులు వచ్చి,తక్కువ ల్యాండ్ ను వినియోగించుకుని పరిశ్రమలు ఏర్పాటయ్యాయని తెలిపారు.ఆంధ్రప్రదేశ్లో తలసరి ఆదాయం పెరిగినప్పటికీ పేదరిక నిర్మూలన పూర్తిగా జరగ లేదన్నారు.పేదరికం పోవాలంటే పూర్తి స్థాయిలో పరిశ్రమల స్థాపన జరగాలన్నారు.అయితే కూటమి ప్రభుత్వంలో మంత్రులు దావోస్లో పర్యటించి పరిశ్రమల స్థాపనకు చర్చలు జరిగాయన్నారు.ఆ చర్చలు సఫలీకృతమై ఏపీలో మరిన్ని పరిశ్రమలు రావాల్సిన అవసరం ఉందన్నారు.

## కుటమి ప్రభుత్వంఎస్సీ వర్గీకరణ

# తప్పుడు లెక్కలను అడ్డుకుంటాం

◆ మాల మహానాడు నాయకులు డిమాండ్



**ఉప్పలగుప్తం (నవభూమి )** ఉప్పగుప్తం ఎమ్మార్వో దివాకర్ డా.బి.ఆర్. అంబెడ్కర్ కోనసీమ జిల్లా మాలమహానాడు వినతి పత్రం గురువారం కార్యాలయంలో సమర్పించారు రాజ్యాంగ బద్ధం కాని బూటకపు జనాభా లెక్కలతో మాల మాదిగ ల మధ్య కేవలం 1% తేడా అనే విధానం తో టీడీపీ పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు బాబు నాయుడు గారు కనుక భావిస్తే మాల లకు తీవ్ర అన్యాయం జరుగుతుందని కాబట్టి ఎస్సీ వర్గీకరణ విషయం లో జనాభా లెక్కలు తేల్చకుండా ఏకపక్ష నిర్ణయం తగదు అని తెలియజేస్తున్నాము.కాబట్టి కాబినెట్ నిర్ణయం ని వెంటనే వెనక్కు తీసుకుని రాజ్యాంగ విరుద్ధం అయిన వర్గీకరణ ప్రక్రియ ను ఆపాలని డిమాండ్ చేస్తున్నాము అలాగే పైన ఉదాహరించిన విషయాలతో పాటు క్రింద ఇచ్చిన సూచనలను పరిగణ లోకి తీకుని మా ఈ విన్న పాలను మరియు డిమాండ్ లను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తారని ఆశిస్తున్నాము.లేటెస్ట్ ప్రెసిడెంషియల్ ఆర్డర్ ప్రకారం షెడ్యూల్డ కులాలు ఎన్ని అందులో ఎన్ని మనుగడలో ఉన్నవి, ఎన్ని అంతరించాయి, వున్నవారి జనసంఖ్యలు ఏ శాతాల్లో వున్నాయి? రాష్ట్రంలో అధికారికంగా ఉండవలసిన ఉద్యోగాలెన్ని, ఉన్నవెన్ని, అందులో దళిత కులాలకు భర్తీ అయినవి ఎవరికి ఎన్ని? భర్తీ కానివి ఎన్ని? ఏ కులాలు ఎంతెంత శాతం అవకాశాలను దక్కించుకున్నారు?ఉన్న ఉద్యోగుల్లో ఏ దళిత కులంవారు ఎందరు? వారి వివరాలు ఎక్కడ? అన్ని శాఖల్లోనూ కులాల వారి ఉద్యోగుల రిగజిస్టర్లు ఉన్నాయా? వాటిపైన సోషల్ ఆడిట్టుకు అవకాశము ఉందా? వివిధ కులాల ఉన్నత, విదేశీ విద్యా సహాయాల స్థాయిలు ఎలా వున్నాయి? వ్యవసాయ, మెట్ట భూమిలో వివిధ కులాల వాటా ఎంత? ఏ కులానికి ఎంత ప్రభుత్వభూమి దక్కింది? ఎవరికి ఎంత వ్యవసాయ ఋణ మాఫీ దక్కిందికులాల వారీ భూమి రిజిస్టర్లు ఉన్నాయా? వాటిపైన సోషల్ ఆడిట్టుక అవకాశము ఉందావ్యవసాయ సహకార సంఘాల్లో ఎవరి సభ్యత్వం ఏ మేరకుంది? అక్కడ కులాల వారి వివరాలు ఉన్నాయా? ఎమ్మెస్ ఎన్ వివ్యాపారాల్లో వివిధ కులాల వాటా ఎంత? ఏ కులం బకాయి ఎంతుంది? వివిధ కులాల స్వయం ఉపాధి వాటా ఎంత వివిధ కులాల ప్రైవేటు ఉద్యోగాల వాటా ఎంత?వివిధ ప్రభుత్వశాఖల పథకాల ద్వారా లబ్ధిదారులు ఎందరు? ఏ కులం వారు ఉన్నాప్రజా పంపిణీ, ఇళ్ల పట్టాలు, ప్రభుత్వ గృహ వసతి ఎవరెవరికి ఎలా వున్నావివిధ కులాల ఆరోగ్య స్థితి గతులు ఎలా వున్నాయి?కరువు పనుల మీద ఆధారపడి ఏ కులంలో ఎందరున్నారు?గత పదేళ్లుగా ఏ కులం వారిపైన అత్యాచారాలు ఎన్నెన్ని నమోదయ్యాయి. ఎవరికి ఏ విధమైన న్యాయం జరిగింది? వారిపై అత్యాచారాలు, తనిఖీలు, తీర్పుల పరిస్తితి ఏమిటి?గ్రామాలలో అంటరానితనం ఎవరి పైన ఎలా పాటించ బడుతుంది?ఏ కులాలలో కులాంతర వివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయి ఏ కులాలలో వలస కూలీలు ఎక్కువ వున్నారు?ఏ కులాలలో ఋణ గ్రస్థులు ఎంతమందున్నారు. ఎవరెవరికి ఋణ పరపతి మెండుగా ఉంది?ప్రస్తుత నామినేటెడ్ పదవులు ఎవరెన్నఅలంకరించారు?ఇటువంటి అంశాలను కూలంకషంగా పరిశీలించిన తర్వాత తగిన ఆధారాలతో కులాల మధ్య మితిమీరిన వ్యత్యాసాలను చూపించడాన్నే అంటారు. లేక కేవలం విద్య, ఉద్యోగం, రాజకీయ ప్రాతినిధ్యాలు మాత్రమే పరిగణిస్తే అది అసమగ్రంగా వుంటుందని చెప్పవచ్చు. వన్ మ్యాన్ కమిషన్ ఏ మేరకు అధ్యయనం చేసి వారి సిఫారసులు చేసిందో ప్రభుత్వ వర్గాలు గోప్యంగా ఉంచుతున్నారు. ఇది ప్రజాస్వామ్య పద్ధతి కాదు. అధ్యయన ఫలితాలు ప్రజా క్షేత్రంలో ఉంచాలని డిమాండ్ చేస్తున్నాం.డా. బి. ఆర్. అంబెద్కర్ కోనసీమజిల్లా మాల మహానాడు జేఏసీ ఈ కార్యక్రమంలో మండల మాలమహానాడు అధ్యక్షులు కొంకి వెంకట బాబ్జి, కుంచే బాబులు, నాతి శ్రీనివాసరావు, జల్లి శ్రీనివారరావు, గెల్లా రాజేంద్ర పోతూముడి రవి సాపే రమేష్ మెండి డేవిడ్ అంబేద్కర్ దేవరపల్లి రాంబాబు మాకే విజయ్ పోతుల సత్యనారాయణ మాకే కృష్ణమూర్తి దేవరపల్లి వెంకటేశ్వరావు తదితరులు పాలుగొన్నారు.




## మాడుగుల జామియా మసీదు కమిటీ అధ్యక్షులుగా మస్తాన్



**మాడుగుల-నవభూమి :** మాడుగుల జామియా మసీదు కమిటీ అధ్యక్షుని గా గ్రామానికి చెందిన షేక్ మస్తాన్ నియమితులయ్యారు.ఈ మేరకు రాష్ట్ర వోక్స్ బోర్డు కార్యాలయం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది.జిల్లా వోక్స్ బోర్డు కార్యాలయం లో వోక్స్ బోర్డు అధికారి అహ్మద్ చేతులు మీదుగా ధృవీకరణ పత్రం అందుకున్నారు.మాడుగుల జామియా మసీదు కమిటీ అధ్యక్షుని గా ఎన్నికైనందుకు పలువురు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ముస్లింల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని చెప్పారు.అలాగే మాడుగుల నియోజక వర్గం ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి సహకారం తో జామియా మసీదు అభివృద్ధికి చర్యలు చేపడతానని తెలిపారు.

## టీడీపీ కార్యకర్త మృతి నివాళులర్పించిన రైస్ మిల్ నారాయణరెడ్డి



**ఎమ్మిగనూరు, మార్చ్20 (నవభూమి):** నందవరం మండల పరిధిలోని హాలహర్వి గ్రామానికి చెందిన తెదేపా కార్యకర్త బోయ అద్దాల కర్రెన్న అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు.విషయం తెలుసుకున్న తెదేపా మండల నాయకులు రైస్ మిల్ నారాయణరెడ్డి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించి,మృతిని కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం రైస్ మిల్ నారాయణరెడ్డి మాట్లాడుతూ తెదేపా కార్యకర్త బోయ అద్దాల కర్రెన్న మృతి చెందడం బాధాకరమని,మృతి చెందిన కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.మరియు మట్టి ఖర్చులకు ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బోయ వెంకటరాముడు,బోయ రాఘప్ప,బోయ ఎర్రం నాయుడు, ప్రభుదాసు,ధర్మాపురం బోడి స్వామి,సురేష్,చిన్న దావీదు,ఏసేపు,గొల్ల రవి,ఆనందు,నడిపి ప్రభాకర్,బోయ బుడ్డ రంగన్న, ఇమ్మానియేల్, ఆంధ్రయ్య,గాలి శాంసోను,జయన్న,భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

## మాడుగులలో నేడు వారపు సంత వేలం పాట



**మాడుగుల మార్చి 20 నవభూమి :** మాడుగుల : మండల కేంద్రం మాడుగులలో స్థానిక గ్రామ పంచాయితీ కార్యాలయం లో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా వారపు సంత వేలం పాట 21 అనగా ఈ రోజు ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి గురువారం తెలిపారు.వేలం పాట లో పాల్గొనే అభ్యర్థులు 2.50 లక్షల రూపాయలు డిపాజిట్ చెల్లించాలని చెప్పారు.అలాగే సాల్వన్సి ద్రువ పత్రం కూడా సమర్పిం చాలన్నారు.సాల్వన్సి ధ్రువపత్రాల చెల్లించనిచో మరొక 2.50 లక్షల మొత్తం 5 లక్షల రూపాయలు చెల్లించి వేలం పాట లో పాల్గొనాలని చెప్పారు.గత ఏడాది వారపు సంత వేలం పాట 8.80 లక్షల రూపా యలకు జరిగిందని తెలిపారు.ఆసక్తి కలవారు వేలం పాట లో పాల్గొనవచ్చని సూచించారు.

## కస్తూర్బా పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం -కేజీబీవీ ప్రిన్సిపల్ శైలజ



**ఎమ్మిగనూరు, మార్చి 20 (నవభూమి):** కస్తూరిబా గాంధీ గురుకుల బాలికల పాఠశాల నందు ఆరో తరగతి, ఇంటర్మీడియట్ లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవచ్చని కేజీబీవీ ప్రిన్సిపల్ శైలజ తెలిపారు. మండల కేంద్రంలో గురువారము పత్రికా విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆరో తరగతిలో 40 సీట్లు, పదో తరగతికి 3 సీట్లు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరానికి 40 సీట్లు, ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరానికి 21 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. కస్తూర్బా బాలికల పాఠశాల ప్రవేశాలకు ఆసక్తి గల విద్యార్థినిలు ఈనెల 22వ తేదీ నుండి పైన తెలిపిన ఖాళీ సీట్లకు ఆన్లైన్ లోనే దరఖాస్తు చేసుకోవాలని, ఆఫ్లైన్లో దరఖాస్తులు చేసుకోరాదన్నారు. ఈ పాఠశాలలో కేవలం బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తులు చేసుకోవడానికి ఏప్రిల్ 11 చివరి తేదీ అన్నారు. కేజీబీవీ ప్రవేశాలకు అనాథలు, బడి బయట పిల్లలు,డ్రాపౌట్ స్టూడెంట్స్ (బడి మధ్యలో మానేసిన విద్యార్థులు) పేద ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, మైనారిటీ, బిపిఎల్ కుటుంబాలకు చెందిన బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆన్లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులు మాత్రమే స్వీకరించబడతాయన్నారు. దరఖాస్తులు https://apkgbv.apcfss.in సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. కేజీబీవీలో సీట్లు లభించిన విద్యార్థులకు ఫోను ద్వారా మెసేజ్ రూపంలో సమాచారం అందించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా సంబంధిత పాఠశాల నోటీస్ బోర్డ్ లో కూడా నేరుగా చూడవచ్చు అన్నారు. మరిన్ని వివరాలకు పాఠశాల ప్రిన్సిపల్ గాని, ఆఫీస్ సిబ్బందిని సంప్రదించవచ్చు అని అన్నారు .

నవభూమి
www.navabhoomi.in
5
హైదరాబాద్
శుక్రవారం
29 । మార్చి 2025


# నిబంధనలు ఉల్లంఘించి మరీ అయాచిత లబ్ధి




**అమరావతి-నవభూమి:** కేంద్ర సర్వీసులోని ఐఐఎసకు చెందిన తుమ్మా విజయ్‌కుమార్ రెడ్డి గత వైసీపీ ప్రభుత్వంలో 2019-2024 మధ్య రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్‌గా పనిచేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పత్రికల సర్క్యులేషన్ ఆధారంగా ప్రకటనలు ఇవ్వాలన్న కనీస నియమాన్ని విస్మరించారు. అడ్డగోలుగా జగన్ రోత పత్రికకు ప్రభుత్వ సొమ్ము దోచిపెట్టారు.

గత ఐదేళ్లలో ప్రచారానికి ప్రకటనల రూపంలో జగన్ ప్రభుత్వం చేసిన మొత్తం ఖర్చు రూ.859 కోట్లు. ఇందులో అత్యధికంగా 43 శాతం (రూ.371 కోట్లు) జగన్ మీడియాకే సమర్పించేశారు.సాక్షి కొనుగోలుకు 203 కోట్లు జగన్ పత్రిక మార్కెటింగ్ బాధ్యతలు కూడా విజయ్ కుమార్ రెడ్డి తీసుకున్నారు. గ్రామ వలంటీర్లు సాక్షి కొనుగోలు చేయడానికి పత్రిక చందా కింద నెలనెలా 200 రూపాయలు విడుదల చేశారు. వలంటీర్లకు ఇలా మొత్తం రూ.143.64 కోట్లు ఇచ్చారు. అధికారులకు కూడా పత్రిక చందా కింద మరో రూ.59.42 కోట్లు ఖర్చు చేశారు. ఈ సొమ్మంతా జగన్ పత్రికకు చేరింది.గత జగన్ ప్రభుత్వంలో ఏ వనరులూ, మార్గాలూ వదలకుండా దోచుకున్నారు. మద్యం, ఇసుక, గనుల్లో వేల కోట్లు దోపిడీ చేసినట్టు ఆరోపణలు రాగా, జగన్ పత్రికకు ప్రజల సొమ్ము వందల కోట్లు పంచిపెట్టారు. ప్రకటనల రూపంలో రూ.371 కోట్లు, పత్రిక కొనుగోలుకు చందా కింద మరో 203 కోట్లు సమర్పించినట్టు విజిలెన్స్ విచారణలో తేలింది. దోచిపెట్టడంలో కీలక సూత్రధారి నాటి సమాచార శాఖ కమిషనర్ తుమ్మా విజయ్‌కుమార్ రెడ్డి. నిబంధనలు ఉల్లంఘించి మరీ అయాచిత లబ్ధి చేకూర్చినట్టు విజిలెన్స్ విచారణలో తేలింది.

## ఎస్ఎంసి ఆసుపత్రిలో ఉచిత వైద్య సేవలు

### ప్రముఖ లైఫ్ హాస్పటల్ ఆదోపెడిక్ సర్జన్ ప్రముఖ డాక్టర్ హరికిషన్ ,జనరల్ మెడిసిన్ డాక్టర్ సంధ్యారాణి





**దెందులూరు మార్చి 20 నవభూమి :**గ్రామీణ ప్రాంతాల్లో ఖరీదైన వైద్యాన్ని సైతం ఉచితంగా పేదలకు అందించాలని ఉద్దేశంతో పెదవేగి ఎస్ఎంసి విద్యాసంస్థలు మరియు వైద్య ఆసుపత్రుల సంస్థ చైర్మన్ చుక్కా అవినాష్ రాజు. చుక్క తన్య రాజ్ ఆధ్వర్యంలో వైద్య సేవలు అందిస్తున్నామని అన్నారు.. గురువారం పెదవేగి లోని ఎస్ఎంసి ఆసుపత్రిలో ప్రముఖ ఏలూరు కు చెందిన లైఫ్ ఆస్పటల్ ప్రముఖ వైద్యులు. ఆర్థోపెడిక్ జనరల్ సర్జన్ డాక్టర్ డి హరి కిషన్. జనరల్ సర్జన్ ప్రముఖ వైద్యురాలు డాక్టర్ సంధ్యారాణి ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా లైఫ్ హాస్పిటల్ ప్రముఖ వైద్యులు ఆర్థోపెడిక్ సర్జన్ హరి కిషన్ మాట్లాడుతూ మోకాళ్ల నొప్పులు. కీళ్ల మార్పిడి. నడుమునొప్పి .తుంటి నొప్పి ఎముకలు ఇన్ఫెక్షన్ ఎముకలు సరి చేయడం పోలియో సరిబ్రల్ కీళ్లు ఎముకలు కండ్రాలకు సంబంధించిన ఎలాంటి సమస్యలకైనా ఉచితంగా పరీక్షలు చేయడం జరుగుతుందని ఎస్ఎంసి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత పరీక్షలు నిర్వహించి ఉచితంగా వైద్యం సేవలందిస్తామని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి నెలలోనూ మొదటి గురువారం మూడో గురువారం నిర్వహించే ఉచిత వైద్య శిబిరాల్లో సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ ఆర్థోపెడిక్ జనరల్ సర్జన్ హరికిషన్. జనరల్ సర్జన్ సంధ్యారాణి తెలిపారు.

## మార్కింగ్ చేసిన మేరకు ఆక్రమణలు తొలగించాలి



**మాడుగుల మార్చి 20 నవభూమి** :మాడుగుల : మండలం లోని కేజే పురం జంక్షన్ లోని రోడ్లు భవనాలు శాఖ వారు ఈ నెల 19 వ తేదీన మార్కింగ్ చేసిన ఆధారంగా ఆక్రమణలు.తొలగించాలని భానోదయ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు రాపేటి రామ కొండల రావు మాస్టారు కోరారు.ఆర్ అండ్ బి అధికారులు , సచివాలయం సర్వేయర్ సర్వే చేసి మార్కింగ్ చేశారని అన్నారు.ఆ మార్కింగ్ పరిధిలో ఆక్రమణలు తొలగించి , డ్రైనేజి కాలువ నిర్మాణం చేపట్టాలని కోరారు.

## ఎంబీబీఎస్ విద్యలో సత్తా చాటిన అల్లూరి సీతారామరాజు ఆశ్రమం మెడికల్ కాలేజీ విద్యార్థులు



**దెందులూరు మార్చి 20 నవభూమి :**వైద్య విద్యలోని ఎంబిబిఎస్ లో అల్లూరి సీతారామరాజు మెడికల్ కాలేజ్ ఆశ్రమం మెడికల్ కాలేజీ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారని ఆశ్రమ ఆస్పత్రి సీఈవో హనుమంతరావు తెలిపారు. 2024 అర్థిక సంవత్సరంలో జరిగిన ఎంబీబీఎస్ మెడికల్ పరీక్షల్లో ఆశ్రమం కాలేజీ వైద్య విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించారని ఆశ్రమం మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ చేబ్రోలు శ్రీనివాస్ తెలిపారు. ఎంబిబిఎస్ పరీక్షల్లో ఆశ్రమం కాలేజీ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారని వారిని అభినందిస్తున్నారని ఆశ్రమం గ్రూప్ ఆఫ్ కంపెనీస్ డైరెక్టర్ జి రతి దేవి విద్యార్థులకు అభినందనలు తెలిపారని ఆశ్రమ ఆస్పత్రి వీఆర్వో దుర్గాప్రసాద్. ప్రసాదులు తెలిపారు.

## వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి.వాసుదేవరావు



**మాడుగుల మార్చి 20 నవభూమి** :మాడుగుల : వ్యవసాయ యాంత్రికరణ పథకంలో భాగంగా రాయితీ పై వ్యవసాయ యాంత్రీ కరణ పరికరాలు అందజేస్తునట్లు మండల వ్యవసాయ అధికారి ఎం.వాసుదేవ రావు గురువారం విజ్ఞప్తి చేశారు.వ్యవసాయ యాంత్రీకరణ పరికరాల్లో 30 ట్రాక్టర్ అనుబంధ పరికరాలు , 25 బ్యాటరీ స్ప్రేయర్లు , 13 పవర్ స్ప్రియర్లు , 2 పవర్ టిల్లర్లు , బ్రష్ కటర్ , పవర్‌విడర్ , రోటో వేటర్ ఒక్కొక్కటీ ఉన్నాయని ఆయన అన్నారు.కావున రైతులు దగ్గరలో ఉన్న రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించి ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## ప్రజలలో నమ్మకాన్ని కలిగించే విధంగా

# సంపూర్ణంగా, పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలి

◆ ప్రతి నెల జాతీయ రాష్ట్ర రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలి ◆ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్





**అనంతపురం, మార్చి 20 : నవభూమి** :సంపూర్ణంగా, పారదర్శకంగా ప్రజలలో ఒక నమ్మకాన్ని కలిగించే విధంగా ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, పేర్కొన్నారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో గుర్తింపు పొందిన జాతీయ , రాష్ట్ర రాజకీయ పార్టీలతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గతంలో జాతీయ మరియు రాష్ట్ర రాజకీయ పార్టీలతో ఎన్నికల సమయంలో సమావేశాలు నిర్వహించడం జరిగేదని, అన్ని రాష్ట్రాల చీఫ్ ఎలక్షన్స్ అధికారులతో ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సమావేశం నిర్వహించడం జరిగిందని, ఈ సమావేశానికి ప్రతి రాష్ట్రం నుండి కలెక్టర్ ను మరియు రిటర్నింగ్ అధికారులను హాజరు కావడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ఎన్నికలను మరింత పారదర్శకంగా ఏ విధంగా చేయాలనే విషయంపై మరింత లోతుగా చర్చించడం జరిగిందని, అందులో భాగంగా భారత ఎన్నికల సంఘం వారి ఆదేశాల మేరకు ఓటర్ జాబితాల సవరణ కార్యక్రమం సంబంధించి మరియు వివిధ ఎన్నికల అంశానికి సంబంధించిన జిల్లాలో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో చర్చించి సలహాలు సూచనలు తెలియజేయుటకు ప్రతి నెల మొదటి వారంలో సమావేశం ఏర్పాటు చేయాలని, ఈ సమావేశంలో చర్చించిన అంశాలపై నివేదికలను 20 తేదీ లోపల చీఫ్ ఎలక్షన్ అధికారులకు నివేదికలను పంపే విధంగా చూడాలని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసిందని, అందుకు అనుగుణంగా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశం ముఖ్యఉద్దేశం ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలనేదేనని తెలియజేశారు. ఈ సమావేశంలో ఎన్నికల సంబంధించిన అంశాలనుగాని, సమస్యలను గానీ,సలహాలను తెలియజేసినచో వాటిని నమోదు చేసుకొని నివేదికలను రాష్ట్ర ఎన్నికల సంఘమునకు పంపడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలకు సంబంధించి కొత్త ఓటును నమోదు చేసుకోవడానికి ఫారమ్ 6 , ఓటర్ లిస్ట్ నుంచి తొలగించుటకు ఫారమ్ 7, ఓటరు జాబితాలో మార్పులు చేర్పులు కొరకు పేరు, వయస్సు, పుట్టిన తేదీ, చిరునామా మార్పు తదితర అంశాలను ఫారమ్8 ద్వారా చేసే ప్రక్రియను జరుగుతున్నాయని తెలిపారు.అలాగే 2 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం నడిచి పోలింగ్ స్టేషన్ కు రాకూడదనే ఉద్దేశంతో 800 కంటే ఎక్కువగా 1200 ఎక్కువ ఓటర్లు ఉంటే ఇంకొక పోలీస్ స్టేషన్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని, 2025లో ఉరవకొండ -1, తాడిపత్రి-2, అనంతపురం అర్బన్-8, రాప్తాడు-2, ఇలా కొత్తగా 13 పోలింగ్ స్టేషనులను ఏర్పాటు చేయుటకు ప్రతిపాదించడమైనదని, ఇందులో అనంతపురం అర్బన్ నందు 1 పోలింగ్ స్టేషన్ మార్చడం జరిగిందని, తాడిపత్రి -2, అనంతపురం అర్బన్ -1, 3 పోలింగ్ స్టేషన్లను పేరు మార్చడం జరిగిందని తెలియజేశారు. మొత్తం జిల్లా వ్యాప్తంగా పోలింగ్ స్టేషన్ల సంఖ్య 2,226 గా ఉన్నవని తెలిపారు. ప్రతి నెల జాతీయ మరియు రాష్ట్ర రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ సమావేశానికి వచ్చిన వారందరికీ ఎన్నికల ప్రక్రియకు సంబంధించినటువంటి నివేదికలను ఇవ్వడం జరుగుతుందని, దానిలో అసెంబ్లీ , పార్లమెంటరీ నియోజకవర్గాల ఓటర్ల జాబితా, నాలుగు క్వాలిఫైయింగ్ తేదీలకు సంబంధించి ఎలక్టోరల్ రోల్‌ల తయారీ, ఎన్నికల చట్టాలు మరియు నియమాలలో సవరణలు, ఎన్నికల సేవల ఫారమ్‌లలో సవరణలు - 2022లో చేసిన సవరణలు, ఓటర్ల నమోదు నియమాలు 1960 కింద సూచించబడిన ఫారమ్‌లు, బల్క్ అప్లికేషన్ సూచనల సమర్పణ, డెమోగ్రాఫికల్ సిమిలర్ ఎంట్రీలు , బూత్ లెవల్ ఏజెంట్ల నియామకం, పోలింగ్ స్టేషన్ వివరాల హేతుబద్ధీకరణ తదితర వివరాలతో కూడిన నివేదికలు ఇవ్వడం జరుగుతుందని, ఈ విషయాలను మీరు అవగాహన కల్పించుకొని, సంపూర్ణంగా, పారదర్శకంగా ప్రజలలో ఒక నమ్మకాన్ని కలిగించే విధంగా ఎన్నికల ప్రక్రియను సజావుగా జరిగే విధంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అలాగే ఈఆర్ఓ వారి ఆధ్వర్యంలో ఎన్నికలకు సంబంధించిన సమావేశాలు నిర్వహించే సమయంలో సంబంధిత అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించారు. అలాగే ఎన్నికల ప్రక్రియలో సవరణలు, మార్పులు, చేర్పులు చేయుటకు ఎలక్షన్ కమిషన్ కు మాత్రమే ఉంటుందని, వివిధ రాష్ట్రాలలో వివిధ సమయాలలో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, దానికి అనుగుణంగా కేంద్ర ఎన్నికల అధికారి అప్పుడప్పుడు సమావేశమై వారు తీసుకున్న నిర్ణయాలను రాష్ట్రాలకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జాతీయ , రాష్ట్ర రాజకీయ పార్టీల ప్రతినిధులకు మీ పరిధిలో మీ నియోజకవర్గాలలో, మీప్రాంతాలలో మీకు ఉన్నటువంటి సమస్యలను, అంశాలను, సలహాలను ఈ సమావేశంలో చర్చించి రాష్ట్ర కేంద్ర ఎన్నికల దృష్టికి తీసుకొని వెళ్లి వాటి పరిష్కారానికి మంచి అవకాశమని తెలియజేశారు.ఈసమావేశంలో ఎన్నికల విభాగపు తహసిల్దార్ యుగేశ్వరి దేవి, డిటి కనకరాజు, రాష్ట్ర రాజకీయ పార్టీల ప్రతినిధులు టిడిపి పార్టీ తరపున కే. నారాయణస్వామి, జనసేన పార్టీ కిరణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ఇమామ్ వలి, వైఎస్ఆర్సిపి పార్టీ సి.సోమశేఖర్ రెడ్డి, సిపిఎం పార్టీ ఎం.బాల రంగయ్య, సిపిఐరామాంజనేయులు, బిఎస్పి పార్టీ అంజయ్య, ఆమ్ ఆద్మీ పార్టీ మసూద్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ నిలుపుదల వేయాలి






**కాట్రేనికోన (నవభూమి).**:ఎబిసిడి ఎస్సి వర్గీకరణను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిలుపుదల వేయాలని మాలమహానాడు నాయకులు గురువారం కాట్రేనికోన గెట్ సెంటర్ నందు రోడ్డుపై బయటాయించి ప్రభత్వతిరుకు నీరసన వ్యక్తం చేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సిలు ఎంతమంది ఉన్నారు,ఎస్సిలలో ఎన్ని ఉకులాలు ఉన్నాయి అంటూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రంజన్ మిశ్రా కమిషన్ తప్పులు తడక నివేదిక ప్రభత్వానికి అందచేసింది అన్నారు.ఇన్నాళ్లు ఎక్కడ కనపడని 59 ఉపకులాలు ఎస్సిల్లో వున్నారంటూ రంజన్ మిశ్రా కమిషన్ కేవలం మాలలను అనగదొక్కలనే కుట్రతో ఎబిసిడి వర్గీకరణ పేరుతో మాకు రిజర్వేషన్స్ తగ్గించాలని ప్రభుత్వం కుట్రపన్ని మా సంఖ్యబలం తగ్గిస్తుందనీ అన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సి వర్గీకరణ నిలుపుదల వేయాలని ఎబిసి వర్గీకరణ ఆపాలని అన్నారు.రంజన్ మిశ్రా ఎకసభ్య కమిషన్ తీసివేసి త్రిసభ్య కమిషన్ వేయలాని అసలు రాష్ట్రంలో యస్సిల్లో ఎన్ని ఉపకులాలు వున్నాయో తేల్చలాని సంఖ్యబలం ఆధారంగా జనాభా లెక్కలు నిగ్గ తెల్చాలని సూచించారు.వర్గీకరణ అంశం రాష్ట్ర ప్రభుత్వం నిలుపుదల చేయకపోతే డా బి ఆర్ అంబెద్కర్ కోనసీమ జిల్లా సాక్షిగా కాట్రేనికోన మండలంలో రేపటి నుండి వర్గీకరణకు వ్యతిరేకంగా రిలే నిరాహార దీక్షలు చేపడతాం అని, అప్పటికి ప్రభుత్వం వెనక్కి తగ్గకపోతే ప్రాణాలైనా అర్పిస్తాం వర్గీకరణ అడ్డుకుంటాం అనే నినాదంతో ఆమరణ నిరాహార దీక్ష చెపడతాం అని ప్రభుత్వానికి సూచిస్తూ కాట్రేనికోన తహసీల్దార్ కు వినతిపత్రం అందచేశారు.ఈ సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ అనే అంశాన్ని మా పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుందని మాల మహానాడు ఉద్యమాలకు మా పార్టీ అండగా ఉంటదని ఆ పార్టీ నాయకులు మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాల నాయకులు నల్లా నరసింహమూర్తి, కాశి హనుమంతురావు,గెల్లా రాజేంద్ర,వడ్డిశ్యామ్ ప్రసాద్, అయితాబత్తుల శ్రీనుబాబు,బొజ్జా శరత్,ఇసుకుపట్ల రాంబాబు, జగడం బాలయోగి,వరసాల చిన్నరావు,అయితాబత్తుల పండుబాబు,బొజ్జా అప్పారావు, జగడం బాలయ్య,మోకా శ్రీను,గిడ్ల శ్రీనివాస్,గంటి శ్రీధర్ బాబు,నందిక శ్రీను,వాకపల్లి బీమరావు,నందిక క్రాంతి,మరిడెష్,కన్నిడి వెంకటరమణ,బూసి రాంబాబు, కాశి కుమార్,జనిపల్లి శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# బొడ్డుపల్లి వెంకట శివకుమార్‌కు పీహెచ్డీ డాక్టరేట్ డిగ్రీ



**బాపట్ల - నవభూమి :** దేశంలోనే అత్యుత్తమ ప్రతిష్టాత్మకమైన విశ్వ విద్యాలయాల్లో ఒకట్కెన బిట్స్ పిలాని విశ్వవిద్యాలయం హైదరాబాద్ కేంద్రం నుండి బాపట్లకు చెందిన బొడ్డుపల్లి వెంకటశివ కుమార్ పిహెచ్‌డి డాక్టరేట్ డిగ్రీ పట్టాను అందుకున్నారు. బాపట్ల పట్టణం రైల్వే స్టేషన్ రోడ్డులోని బొడ్డుపల్లివారి వీధికి చెందిన పంచాయతీరాజ్ శాఖ విశ్రాంత అధికారి బొడ్డుపల్లి వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, సత్యవతిలా పెద్ద కుమారుడు బొడ్డుపల్లి వెంకట శివకుమార్ ఆచార్యులు డాక్టర్ కెవిజి చంద్రశేఖర్ పర్యవేక్షణలో డిజ్కెన్, సింథసిస్ అండ్ బయలాజికల్ ఎవాల్యూషన్ ఆఫ్ న్కెట్రోజన్ బేస్డ్ హేటిరో సైకిల్స్ యాజ్ యాంటీ ట్యుబర్కులర్ ఏజెంట్స్ అనే అంశంపై పరిశోధన విజయవంతంగా పూర్తి చేశారు. బిట్స్ - హైదరాబాద్ డాక్టరల్ అడ్వైజరీ కమిటీ సభ్యుల్కెన డాక్టర్ అనుపమ్ భట్టాచార్య డాక్టర్ మానబ్ చక్రవర్తి వారి సూచనలతో ఎగ్జామినర్స్ డాక్టర్ ఉదయ్ కుమార్ (ఎన్ ఐ టి సూరత్కల్ ) డాక్టర్ పవన్ కుమార్ (ఐ.ఐ.టి గౌహతి ) కి తన థీసిస్‌ను పంపించడం జరిగింది. వారు థీసిస్‌ను క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి చెంది ఆమోదించారు. బొడ్డుపల్లి వెంకట శివ కుమార్ తండ్రి బాపట్లకు చెందిన బొడ్డుపల్లి వేంకట సుబ్రహ్మణ్య శాస్త్రి గతంలో పంచాయతీరాజ్ శాఖలో పనిచేసి పదవీ విరమణ పొంది అప్పట్లో మాజీ మంత్రి, బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు గాదె వెంకటరెడ్డికి పీ.ఏ గా పనిచేశారు. తరువాత ఎల్.ఎల్ .బి పూర్తి చేసి బాపట్ల బారసోసియేషన్‌లో సభ్యులుగా కొనసాగుతూ బాపట్ల వాసులకు అనేక రకాలుగా సహాయ సహకారాలు అందించి 202లో మరణించారు. తండ్రి స్ఫూర్తితో బొడ్డుపల్లి వెంకట శివకుమార్ ఉద్యోగం చేస్తూ క్లిష్టమైన పీహెచ్డీ కోర్సును పూర్తి చేయటం గమనార్హం. తండ్రి కల నెరవేర్చడం చాలా ఆనందంగా ఉందని ఈ క్షణం ఆయన లేకపోవడం బాధాకరమని తెలిపారు. అంతేగాక ఎన్నో ఒడిదుడుకుల్లో తనకు తగిన ప్రోత్సాహం సహాయ సహకారాలు అందించిన తన భార్య బాలచంద్రిక తన డిగ్రీ సాధించడానికి పూర్తిగా దోహద పడిరదని చెప్పారు. శివకుమార్ తన ఇద్దరు పిల్లలు హిమనీష్, శ్రేయాన్ష్ కూడా భవిష్యత్తులో మంచి పరిశోధన చేయగలరని ఆశిస్తున్నానని చెప్పారు. మానవాళికి ఉపయోగపడే శాస్త్రీయ పరిశోధనలు ఇంకా జరగాలని తన వంతు కృషిగా డాక్టరేట్ ను పొందడమే కాకుండా సమాజానికి సాధ్యమైనంత మేలు జరిగేలా కృషి చేస్తానని ప్రతిభ కలిగిన వారికి తగిన సూచనలు సలహాలు అందించి మంచి ఉద్యోగ అవకాశాలు అందించేటట్లుగా కృషి చేస్తానని డాక్టర్ శివకుమార్ తెలిపారు.

## 23న మండల సర్వసభ్య సమావేశ కార్యక్రమం



**పెద్దకడబూరు మార్చి 20 (నవభూమి):**పెద్దకడబూరు మండల కేంద్రంలో సర్వసభ్య సమావేశం ఈ నెల 23న జరుగనున్నట్లు ఎంపీడీవో నాగరాజు స్వామి గురువారం పత్రికా విలేకరులకు తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ శ్రీవిద్య అధ్యక్షతన సమావేశం జరుగు తుందన్నారు.మండలంలోని ఆయా శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలతో హాజరు కావాలని కోరారు.మండలంలోని జడ్పీటీసీ, వైస్ ఎంపీపీలు,కో ఆప్షన్ సభ్యులు, ఎంపీటీసీలు,సర్పంచులు హాజరు కావాలని ముఖ్యంగా పత్రిక విలేకరులు.అర్హులైన ప్రతి ఒక్కరు పాల్గొనాలని కోరారు.

## పఢాయి భీ శిక్షణ కార్యక్రమం



**పెద్దకడబూరు మార్చి 20 (నవభూమి) :**పెద్దకడబూరులోని మండల పరిషత్ కార్యాలయంలో అంగన్వాడీ కార్యకర్తలకు పోషణ్ భీ పఢాయి భీ కార్యక్రమంపై ఐసీడీఎస్ ఆధ్వర్యంలో రెండు రోజుల శిక్షణ తరగతులు గురువారం ప్రారంభమయ్యాయి.ఐసీడీఎస్ సూపర్ వైజర్ విజయకుమారి మాట్లాడుతూ..అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందజేసే పౌష్టికాహారం ప్రాధాన్యతను వివరించారు. పౌష్టికాహారంతో పోషకాలతో పాటు రోగ నిరోధక శక్తి పెరుగు తుందన్నారు. అలాగే పిల్లలు ఉన్న ఆ పరిసర ప్రాంతాల్లో శుభ్రంగా ఉంచుకోవాలని పిల్లలను ఏ విధంగా చూసుకోవాలని వాళ్లకు అన్నం తినడం రాకపోతే అమ్మలా లాలించి పిల్లలకు అన్నం తినిపించాలని అలాగే 18 సంవత్సరాలు వచ్చేంతవరకు ఆడపిల్లలకు చిన్న వయసులో పెళ్లిళ్లు చేయకూడదని అలా చేస్తే చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలన్నారు. అలాగే ప్రధానమంత్రి చేపట్టిన బేటి పడావు, భేటీ బచావో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని వారికి తెలిపారు కార్యక్రమంలో ఆయా గ్రామాల అంగన్వాడి టీచర్లు అంగన్వాడీ ఆయాలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం తాజా రాజకీయాలపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

### అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తర్వాత సీఎంని కలిసిన ఎమ్మెల్యే దగ్గుపాటి నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ నియోజకవర్గంలో తాజా రాజకీయ పరిణామాలపై చర్చించిన సీఎం చంద్రబాబు



**అనంతపురంమార్చి20నవభూమి** :అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో చర్చించారు. అసెంబ్లీ సమావేశాలు ముగింపు నేపథ్యంలో సీఎం ఛాంబర్ కు వెళ్లి ఆయన్ని కలిశారు. అర్బన్ నియోజకవర్గంలో నెలకొన్న రాజకీయ పరిస్థితుల గురించి చర్చించారు. మొత్తం పరిస్థితుల గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరా తీశారు. అన్ని అంశాలను ఎమ్మెల్యే దగ్గుపాటి కూలంకశంగా వివరించారు. మరోవైపు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు. ముఖ్యంగా డంపింగ్ యార్డ్ తరలింపు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మరువ వంక ప్రొటెక్షన్ వాల్ తోపాటు పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు. అన్ని అంశాల మీద ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. ఈ బడ్జెట్ లోనే నిధులు కేటాయించేలా చూస్తామని హామీ ఇచ్చినట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

## దంతాలకు వచ్చే సమస్యలపై పిల్లలకు అవగాహన

**అనంత పురం. మార్చి 20 నవభూమి :**రాష్ట్రీయ బాలల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గల జిల్లా త్వరిత చికిత్స కేంద్రం లో జిల్లా వైద్యాధికారి డా . ఈ .బి దేవి ఆధ్వర్యం లో ప్రోగ్రామ్ ఆఫీసర్డా .జి .నారాయణస్వామి బర్త్ డిఫెక్ట్ మాసోత్సవం ని పురస్కరించుకుని ప్రపంచ నోటి ఆరోగ్య శుభ్రత దినోత్సవం సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాలనుంచి విచ్చేసిన బాలబాలికలకు వారి తల్లిదండ్రులకు నోరు, పళ్ళు,చిగుళ్లు , నాలుక కు వచ్చే వ్యాధుల కు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించారు. చిన్నపిల్లలకు ప్రత్యేక నోటి శుభ్రత పాటించాలని మరి ముఖ్యంగా క్రమము తప్పకుండా రోజుకు రెండు సార్లు దంతా దావాన, మూడు నెలలకు ఒకసారి టూత్ బ్రష్ మార్చాలని కనీసం ప్రతి ఆరు నెలలకు ఒకసారి దంతా వైద్యులను సంప్రదించాలని చెప్పారు.స్పెషల్ పిల్లలకు దంతా దావాన చేయడం గురించి చూపించి అనంతరం పిల్లల చే చేయించారు. టూత్ పేస్టు, టూత్ బ్రష్‌ఉచితంగా పిల్లలను అందచేశారు. మేనేజర్ రజిత మాట్లాడుతూ మంచి జీవన శైలి ఆహారం అలవాట్లు వలన పోషక ఆహార లోపమును నివారించి మంచి ఆరోగ్య వంతు లుగా జీవించవచ్చువని తెలిపారు. కార్యక్రమంలో చిన్నపిల్లల వైద్య నిపుణులు డా. శ్రీవిద్య , దంతా వైద్య నిపుణులు. డాక్టర్ ముత్యాలమ్మ,డెంటల్ హైజినిష్ ,ఏజాజ ఖాన్ ,మెడికల్ ఆఫీసర్ జగదీష్ నాయక్ డి ఈ ఈ సి సిబ్బంది పాల్గొన్నారు.



# అమరావతిలో తొలి ఐటీ టవర్ నిర్మాణానికి ఎల్అండ్‌టీ సిద్ధం



**మంగళగిరి-నవభూమి:** ఒకపక్క రాజధాని అమరావతిలో నిర్మాణ పనులకు వేగంగా చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వం.. మరోపక్క ఈ ప్రాంతాన్ని త్వరితగతిన అభివృద్ధి చేసేందుకు వివిధ కార్యక్రమాలు చేపడుతోంది. దీనిలో భాగంగా పలు సంస్థలకు ఏపీ సీఆర్‌డీఏ భూములను కేటాయించింది. ఈ కేటాయింపుల్లో భాగంగా మంగళగిరి సమీపంలోని నిడమర్రులో ఐటీ టవర్‌ను నిర్మించేందుకు ఎల్అండ్‌టీ సంస్థకు గురువారం 10 ఎకరాలు కేటాయించారు. అమరావతి నవ నగరాల అభివృద్ధి ప్రణాళికలో భాగంగా నిడమర్రు వద్ద 6,577 ఎకరాల్లో ఎలక్ట్రానిక్ సిటీని నిర్మించాలని గతంలో ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదలనకు అనుగుణంగా ఇపుడు ఎలక్ట్రానిక్ సిటీ పరిధిలోనే ఐటీ టవర్ కోసం ఎల్అండ్‌టీ సంస్థకు భూమి కేటాయించారు. హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలో తొలినాళ్లలో సైబర్ టవర్స్‌ను నిర్మించిన తరహాలో అమరావతిలో కూడా ఐటీ రంగం అభివృద్ధికి దోహదపడే విధంగా దీనిని నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ టవర్‌ను డీప్ టెక్ ఐకానిక్ భవనంగా తీర్చిదిద్దుతారు. రాబోయే కాలంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డీప్ టెక్నాలజీ ప్రధాన భూమిక పోషిస్తాయన్న అంచనాల నేపథ్యంలో వాటికి అనుగుణంగా ఈ టవర్ నిర్మాణాన్ని చేపడతారు. ప్రస్తుతానికి రాష్ట్రంలో విశాఖ తరువాత మంగళగిరి ప్రాంతంలో మాత్రమే కొన్ని ఐటీ కంపెనీలు పనిచేస్తున్నాయి. అయితే హైదరాబాద్, బెంగళూరు మాదిరి అమరావతిని కూడా ఐటీ ఉద్యోగులకు ప్రధానకేంద్రంగా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా రాజధాని ప్రాంతంలో తొలి ఐటీ టవర్‌గా దీనిని నిర్మించనున్నారు. నిడమర్రులో ఐటీ టవర్ నిర్మాణం పూర్తయ్యాక దానిని ఐటీ సంస్థలకు అద్దె ప్రాతిపదికన కేటాయించనున్నారు. దీనివల్ల వేలాది నిరుద్యోగ యువతకు రాజధానిలో ఉపాధి లభిస్తుందని భావిస్తున్నారు.

## అంగన్వాడి కార్యకర్తలకు శిక్షణ తరగతులు



**కోసిగి.మార్చి20 (నవభూమి):**కోసిగి మండలంలోని అంగన్వాడీ కార్యకర్తల కు మూడు రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు కోసిగి ఎంఈఓ 2 శోభారాణి ఐసీడీఎస్ కోసిగి సూపర్వైజర్లు క్యాథయిని, నాగలక్ష్మి లు తెలిపారు.కోసిగి కెజిబివి స్కూల్ లో మూడు రోజులపాటు జరుగనున్న శిక్షణ తరగతులను వారు బుదవారం నాడు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోషణ్ భీ, పడాయి భీ ,అనే నినాదంతో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.పోషణ్ భీ కింద గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, పిల్లలకు పోషకాలతో కూడిన ఆహారం అధిస్తున్నట్లు, అలాగే పోషకాలతో కూడిన ఆహారంపై ఎప్పటికప్పుడు బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు అవగహన కలిగిస్తున్నట్లు తెలిపారు. మరింత మెరుగైన విదంగా సేవలందించేందుకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.అలాగే పడాయి భీ కింద ఎప్పటికప్పుడు అంగన్వాడీ కేంద్రాలలో చిన్న పిల్లలకు ఆటపాటలతో కూడిన విద్యను అందిస్తూ వారిని మానసికంగా, శారీరకంగా సిద్ధం చేసి ప్రాథమిక పాఠశాల లో చేర్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. శిక్షణ తరగతుల వల్ల మరికొన్ని కొత్తవిషయాలు తెలుసుకోవడానికి అవకాశం ఉందన్నారు.ఇందులో. అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## దివ్యాంగుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా జరగాలి



**అద్దంకి, మార్చి 20 (నవభూమి) :**అద్దంకిలోని మండల పరిషత్ కార్యాలయం నందు ఎండిఓ సింగయ్య సచివాలయ ఉద్యోగస్తులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. దివ్యాంగులకు కృత్రిమ అవయవాలతో పాటు వారికి అందించే పరికరాలపై చర్చించారు. అర్హులైన దివ్యాంగుల నుంచి ఈ నెల 24వ తేదీ లోగా దరఖాస్తుల స్వీకరించాలని ఎండిఓ సింగయ్య పేర్కొన్నారు. అభ్యర్థుల ఎంపిక పారదర్శకంగా జరగాలని ఆయన సూచించారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలిట వరం

### రోడ్డు ప్రమాదానికి గురై ప్రాణాపాయ స్థితిలో వున్న బుచ్చి పట్టణ వాసి 8లక్షల విలువ లెటర్ ఆఫ్ క్రెడిట్ అందచేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి



**నెల్లూరు,మార్చి 20, (నవభూమి)** ::ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎందరో అనారోగ్య పీడితులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రాణ బిక్ష పెడుతున్నారని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదానికి గురై నెల్లూరు అపోలో హాస్పిటల్లో చికిత్స పొంద ుతున్న బుచ్చిరెడ్డిపాళెం రామకృష్ణ నగర్ కు అందగుంట హరీష్ కుటుంబ సభ్యులకు తాడేపల్లి లోని ఆమె కార్యాలయంలో 8లక్షల రూపాయలు లెటర్ ఆఫ్ క్రెడిట్ అందచేశారు.అందగుంట హరీష్ ప్రస్తుతం నెల్లూరు అపోలో హాస్పిటల్లో ప్రాణాపాయ పరిస్థితిలో వున్నాడు.అసెంబ్లీ సమావేశాల సందర్భంగా విజయవాడలో వున్న ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వద్దకెళ్లి హరీష్ కుటుంబ సభ్యులు తమ గోడు వెళ్ళబోసుకున్నారు. మానవతా ధృక్పధంతో స్పందించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి పరిస్థితి వివరించి అత్యవసర వైద్య చికిత్స కోసం 8లక్షల రూపాయల లెటర్ ఆఫ్ క్రెడిట్ సాధించారు.బాధితుడి సమీప బంధువు వాకాటి శివరామకృష్ణకు 8లక్షల రూపాయల లెటర్ ఆఫ్ క్రెడిట్ అందచేశారు.ఆపత్కాలంలో ఆదుకొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిలకు అపోలో చికిత్స పొందుతున్న హరీష్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలి..

**సీతారామపురం మార్చి 20(నవభూమి) :**ఏపీ ప్రతిష్టాత్మకంగా మహిళలలకు ఉచితంగా కుట్టు మిషన్ల కోసం నిరుపేద మహిళలు దరఖాస్తు చేసుకోవాలని సీతారామపురం మండల అభివృద్ధి అధికారి భాస్కర్ గురువారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ ఈడబ్ల్యూఎస్ వర్గాలకు చెందిన మహిళలకు కుట్టుమిషన్లు అందించనున్నారని ప్రభుత్వం లబ్ధిదారులకు 30 రోజులు పాటు శిక్షణ కార్యక్రమం అందించనుందని అర్హులైన అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఆయన కోరారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన రోడ్లు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్




**బాపట్ల -నవభూమి :** రోడ్లు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా ఆర్.రాజా నాయక్ గురువారం పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు.తదుపరి జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళిని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

### ఏపీలో ఆ 11 వేల మంది ఉద్యోగస్తులందరికి

# పాత పెన్షన్ వర్తింపు చేయండి

◆ అసెంబ్లీలో ప్రభుత్వ ఉద్యోగుల పెన్షన్ స్కీమ్ సమస్యపై గట్టిగా ప్రస్తావించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



**అనంతపురం మార్చి 20 నవభూమి :**2003లో ప్రభుత్వ నోటిఫికేషన్ ద్వారా ఉద్యోగ అవకాశాలు పొందిన ప్రభుత్వ ఉద్యోగులందరికీ పాత పెన్షన్ వర్తింపు చేయాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. విజయవాడ అమరావతి లో 15 వ రోజు గురువారం జరిగిన శాసనసభ సమావేశాల సందర్భంగా జీరో అవర్ ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఈ విషయాన్ని ప్రస్తావించారు. డిసెంబర్ 18 ,2003 ఉద్యోగ నియామకాల భర్తీకి నోటిఫ్టికేషన్ ఇచ్చుందని వీరికి 2005 లో అప్పటి ప్రభుత్వం ఉద్యోగాలు ఇచ్చినట్లు తెలిపారు. దీనివల్ల ఆ నోటిఫికేషన్ తో ఉద్యోగాలు పొందిన వారు ఓపిఎస్ , ఎన్ పిఎస్ కు అర్హులని ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. ఈ ఉద్యోగ నియామకాలకు ముందుగానే నోటిఫికేషన్ రావడం వల్ల గతంలో ఉన్న ఈ స్కీములకు వీరు అర్హులవుతారని తెలిపారు . కేంద్ర ప్రభుత్వం 22 డిసెంబర్ 2003లో న్యూ పెన్షన్ స్కీమును నోటిఫై చేసిందని తెలిపారు . 22 డిసెంబర్ 2003 ముందు ఉద్యోగ నియామకానికి నోటిఫికేషన్ ద్వారా ఆ తర్వాత ఉద్యోగాలు పొందిన ఉద్యోగులకు పాత పెన్షన్ వర్తించేలా చూడాలని కోరారు. ఇందులో అప్పోట్లో డీఎస్సి ద్వారా ఉపాధ్యాయుల తోపాటు పోలీస్ కానిస్టేబుల్స్ ,గ్రూప్ 2 ద్వారా భర్తీ చేసిన ఇతర ప్రభుత్వ ఉద్యోగులు మొత్తం 11వేల మంది ఉద్యోగులందరూ పాత పెన్షన్ పొందడానికి వారు అర్హులన్నారు. ఆ తర్వాత కేంద్రం ప్రభుత్వం అన్ని రాష్ట్రాలను అభిప్రాయాలను కోరుతూ 03 మార్చి 2023 నోటిఫికేషన్ ఇచ్చిందని తెలిపారు. అయితే ఎన్ పి ఎస్ స్కీం కంటే ముందుగానే ఏపీలో 2003 లో ఈ ఉద్యోగ నియామక భర్తీకి నోటిఫికేషన్ రావడం వల్ల ఆంధ్రప్రదేశ్లో ఉన్న 11,000 మంది పెన్షన్ స్కీమ్ అందక వీరికి తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. అయితే 18-12-2003 లో నోటిఫికేషన్ ఇవ్వడం వల్ల అప్పట్లో అమలు చేసిన పాత పెన్షన్ విధానాన్ని వీరికి వర్తింపు చేసి అమలు చేయాలని ఈ ఉద్యోగులు కోరుతున్నారని తెలిపారు. ఈ సమస్యపై చాలా రాష్ట్రాలు కేంద్రాన్ని కోరడంతో కేంద్రం ప్రభుత్వం 2023 లో అన్ని రాష్ట్రాలను ఈ విషయంపై వివరణ కోరింది. 2004 కు ముందు నియామక నోటిఫికేషన్ ద్వారా ఉద్యోగాలు పొందిన వారికి ఎన్ పీ ఎస్ స్కీం వర్తింపు ప్రకటన ఇవ్వడం వల్ల చాలా రాష్ట్రాలుమహారాష్ట్ర ,ఉత్తరప్రదేశ్ ,పంజాబ్ ,ఝార?ండ్, కర్ణాటక ,గోవా లాంటి రాష్ట్రాలు అప్పట్లో నియకాలు పొందిన ఐపీఎస్ లకు కూడా ఈ స్కీమును వర్తింపజేసిన విషయాన్ని ఎమ్మెల్యే అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. గత వైసిపి ప్రభుత్వం ఉద్యోగులను పూర్తిగా విస్మరించిందని అన్నారు. మన కూటమి ప్రభుత్వంలో వీరందరికీ న్యాయం చేస్తే ఎల్లకాలం మన ముఖ్యమంత్రిని ప్రభుత్వాన్ని తప్పకుండా గుర్తుపెట్టుకుంటారని అన్నారు. ఇతర రాష్ట్రాల్లో అమలు చేసిన విధంగానే ఆంధ్ర ప్రదేశ్ లో 2003 లో ఉద్యోగ నియామక నోటిఫికేషన్ ద్వారా 2005లో ప్రభుత్వ నియామకాలు పొందిన 11 వేల ఉద్యోగులందరికీ పాత పెన్షన్ స్కీము వర్తింపజేయాలని ఈ సందర్భంగా అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరారు.

# రైల్వే రేక్ మూమెంట్ రావడం వల్ల ఎంతో ఉపయోగం



జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి




**బాపట్ల-నవభూమి :** జిల్లాకు రైల్వే రేక్ మూమెంట్ రావడం వల్ల ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు.గురువారం స్థానిక బాపట్ల రైల్వే స్టేషన్‌లో రైల్వే రేక్ లోడిరగ్,అన్ లోడిరగ్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి,ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు కొత్త రైల్వే రేక్ రావడంతో జిల్లా రూపురేఖలు మార తాయన్నారు.బాపట్ల జిల్లాలో ఇప్పటికి విద్యాసంస్థలు,టూరిజం ప్రాంతాలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు.బాపట్ల జిల్లాకు రోడ్డు మార్గం,రైల్వే మార్గాలు అనుసంధానంగా ఉన్నాయన్నారు.గతంలో చీరాల నుండి సరుకుల రవాణా కొరకు రైల్వే రేకె వచ్చేదని ఇక నుండి బాపట్ల జిల్లాలోనే గూడ్స్ రైలు ద్వారా ధాన్యం,ఇతర సరుకులు ఎగుమతులు,దిగుమతులు అవుతాయన్నారు.బాపట్ల జిల్లాకు కొత్త రైల్వే రెక్ రావడం వల్ల రవాణా ఖర్చులు ప్రజలకు తగ్గుతాయని ఆయన చెప్పారు.బాపట్ల జిల్లా వ్యవసాయ ఆధారిత జిల్లా అని ఇక్కడ ప్రజలందరూ కూడా 80 శాతం మంది వ్యవసాయం మీద ఆధారపడి ఉంటారని, ప్రజలకు ఇది ఎంతో మేలు కలుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో వ్యవసాయ ఆధారిత పంటలు ఎక్కువగా ఉన్నాయని,ఇక్కడ నుండి ఎగుమతులు దిగుమతులు చేసుకోవడానికి రైల్వే రేక్ ఎంతో ఉపయోగ పడుతుందన్నారు.గూడ్స్ రేక్‌ల ద్వారా ఇతర ప్రాంతాల నుండి నిత్యాసర వస్తువులు,ఎరువులు ఎగుమతులు, దిగుమతులు చేసుకోవచ్చని చెప్పారు. గూడ్స్ రైళ్లు ఆగటం వల్ల రైతులకు రవాణా ఖర్చులు తగ్గుతాయని ఆయన చెప్పారు.బాపట్ల జిల్లా పర్యాటక ప్రాంతంగా ఎంతో అభివృద్ధి చెందిందన్నారు.బాపట్ల జిల్లాకు పర్యాటకులు ఎక్కువ శాతం వచ్చే విధంగా వందే భారత్ ట్రైన్లు నిలుపుదల చేయాలని ఆయన చెప్పారు.ఈ సందర్భంగా బాపట్ల జిల్లా రైల్వే స్టేషన్‌కు వచ్చిన ట్రైన్‌ను జెండా ఊపి జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి విలియమ్స్,బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా,మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి,బాపట్ల రైల్వే స్టేషన్ మాస్టర్ మీనా,బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు,శివరాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాను అభివృద్ధి చేయడానికి

# అవసరమైన ప్రణాళికలు రూపొందించాలి







**బాపట్ల-నవభూమి :**జిల్లాను అభివృద్ధి చేయడానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు.గురువారం స్థానిక కలెక్టరేట్‌లో కలెక్టర్ల కాన్ఫరెన్స్ నేపథ్యంలో తయారు చేయవలసిన ప్రగతి నివేదికలపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాను వ్యవసాయ అనుబంధ రంగాలలో,పారిశ్రామిక రంగాలలో అభివృద్ధి చెందే దిశగా ప్రణాళికలు తయారు చేయాలని ఆయన అధికారులకు సూచించారు.జిల్లాలో పర్యాటక రంగానికి అనుకూలమైన వాతావరణం ఉందని సుదీర్ఘమైన 103 కిలోమీటర్ల సముద్ర తీరంఉందని దానికి అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆయన చెప్పారు.జిల్లాలో మత్స్య సంపదకు,ఆక్వా సంపదకు అన్ని వనరులు ఉన్నాయని పరిశ్రమలు స్థాపించడానికి ప్రతిపాదనలు తయారు చేయాలని ఆయన చెప్పారు.జిల్లాలో కృష్ణా నది పరివాహక ప్రాంతంలో వరదలు రాకుండా కరకట్ట అభివృద్ధి చేయడానికి అవసరమైన ప్రణాళికలు తయారు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.కృష్ణ కృష్ణ పశ్చిమ డెల్టా కాలువల మరమ్మత్తులు చేపట్టడానికి అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని ఆయన అధికారులు ఆదేశించారు.జిల్లాలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా సురక్షిత త్రాగునీరు అందించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్,జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్‌గౌడ్,ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ,జిల్లా గ్రామీణ నీటి సరఫరాశాఖ ఎస్.ఇ అనంతరాజు,గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వై.వెంకటేశ్వరరావు,డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి,జిల్లా అటవీశాఖ అధికారి భీమయ్య,జిల్లా మత్స్యశాఖ అధికారి కృష్ణ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన మెళుకువలతో ముందడుగు వేయాలి

**బాపట్ల - నవభూమి :** వ్యవసాయ విద్యార్థులు వ్యాపార వ్యవస్థాపకులుగా రాణించాలంటే నూతన మెలకువలను నేర్చుకుంటూ ముందుకు సాగాలని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి. ప్రసూన రాణి అన్నారు. కళాశాలలోని తెగుళ్ల శాస్త్ర విభాగంలో పుట్టగొడుగుల పెంపకం మరియు వ్యవసాయ అభివృద్ధిపై ఎస్.టి.విద్యార్థుల కొరకు నిర్వహించిన శిక్షణ శిబిరంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ పుట్టగొడుగుల పెంపకం మరియు వ్యాపారము నేడు ప్రపంచవ్యాప్తంగా విస్తరించిందని వ్యవసాయ విద్యార్థుల భవిష్యత్తుకు ఇది ఎంతో మేలుని చేకూరుస్తుందని అన్నారు. తెగుళ్ల శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ వి. ప్రసన్నకుమారి అత్యంత ఆరోగ్యదాయకమైన పుట్టగొడుగుల పెంపకంలో సంభవించే ఆటంకాలను, వాటిని ఎదుర్కొనే నైపుణ్యాలను వివరించారు. పుట్టగొడుగుల పెంపకం స్పాన్ తయారీ పాల పుట్టగొడుగుల తయారీ నమూనాలను ఈ శిక్షణా శిబిరంలో ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో కళాశాల ఆచార్యులు డాక్టర్ కే. సుశీల, డాక్టర్ జి. బిందు మాధవి, డాక్టర్ షేక్ అబ్దుల్ సలాం, డాక్టర్ ఎన్. కిరణ్ కుమార్, డాక్టర్ భరత్ చంద్ర, డాక్టర్ వి. వంశీకృష్ణ ఈ.ఎల్.పి.విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## పలు వార్డులలో పర్యటించిన మునిసిపల్ కమిషనర్



**బాపట్ల-నవభూమి :** బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని పలు వార్డులలో గురువారం మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి పర్యటించారు.స్థానిక కర్లపాలెం రోడ్డు అటవీశాఖ కార్యాలయం వద్ద పారిశుధ్య కార్మికుల హాజరు పట్టికను తనిఖీ చేసిన ఆయన,కార్మికులతో మాట్లాడి వార్డులలో ప్రతిరోజు నిర్వహిస్తున్న పారిశుధ్యంపై నేరుగా వారినే వివరాలు అడిగి తెలుసుకున్నారు.పట్టణంలో ప్రత్యేకంగా నిర్వహిస్తున్న డ్రైనేజీల పూడికతీత పనుల సిబ్బందితో మాట్లాడారు.రైలు పేటలో వారు చేస్తున్న పనులను దగ్గరుండి పర్యవేక్షించారు.పూడిక తీత పనులను వేగవంతం చేయాలని,అలసత్వం వహించ కూడ దన్నారు.పారిశుధ్యం మెరుగుదలకు తీసుకోవలసిన చర్యలను గురించి ప్రజారోగ్య విభాగ అధికారులతో మాట్లాడారు.త్రాగునీటి సరఫరా గురించి అసిస్టెంట్ ఇంజనీర్‌తో మాట్లాడారు.వార్డులలో స్వయంగా తిరిగి త్రాగునీటి సరఫరా గురించి ప్రజలనే అడిగి వివరాలు తెలుసు కున్నారు.లీకులను గుర్తించి సత్వరమే వాటిని బాగు చేయాలని సూచించారు.ప్రతిరోజు సాంకేతిక పరీక్షలు ల్యాబ్‌లో చేసిన తదుపరి పూర్తి సురక్షితమని నిర్ధారణ అయిన తర్వాత మాత్రమే పట్టణానికి త్రాగునీటి సరఫరా చేయడం జరుగుతుందన్నారు.అనంతరం రోడ్లపై ఎక్కడా కూడాను చెత్త నిల్వలు లేకుండా చూడాలని సుబ్బందికి సూచించారు.వారి వెంట శానిటరీ ఇన్స్పెక్టర్ డి.శ్రీనివాసరావు,పురపాలక సంఘ సిబ్బంది,సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## వీధి కుక్కల సంతానోత్పత్తి నియంత్రణ చికిత్సలయంను పరిశీలించిన మునిసిపల్ కమిషనర్





**బాపట్ల-నవభూమి :** బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని రాజీవ్ గాంధీ కాలనీలో గల వీధి కుక్కల సంతానోత్పత్తి నియంత్రణ చికిత్సలయంను గురువారం మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి,బాపట్ల జిల్లా పశు పశు వైద్యాధికారి బి.వేణుగోపాల్‌తో కలిసి పరిశీలించారు. వీధి కుక్కలకు సంతాన ఉత్పత్తి నియంత్రణ శస్త్ర చికిత్సలను ఇప్పటికే ప్రారంభించామని,పట్టణంలోని వార్డులలో వీధి కుక్కలను పట్టడం జరుగుతుందని స్నే యానిమల్ సొసైటీ వారు జిల్లా పశు వైద్యాధికారికి,కమిషనర్‌కి తెలియజేయగ వారు తెలియజేసిన విషయాలపై జిల్లా వైద్యాధికారి వారు సంతృప్తి వ్యక్తం చేశారు.శస్త్ర చికిత్సల విధానాన్ని వేగవంతం చేసి పట్టణంలో వీధి కుక్కల బెడద లేకుండా చూడాలని సొసైటీ వారికి కమిషనర్ తెలియజేశారు.

## వ్యవసాయ కళాశాలలో పురుగు మందుల వినియోగ శిక్షణా కార్యక్రమం

**బాపట్ల-నవభూమి :** వ్యక్తిగత భద్రత వస్త్రాలను ధరించడం ద్వారా రైతులు తమ పంట పొలాలలో పురుగుమందులను పిచికారి చేసేటప్పుడు తమ ఆరోగ్యాన్ని తాము పరిరక్షించుకోగలరని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి.ప్రసూన రాణి అన్నారు. కీటక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించబడిన రైతు శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ రైతులు పురుగు మందుల వినియోగంలో అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని కోరారు. కీటక విభాగ అధిపతి డాక్టర్ ఎస్.ఆర్.కోటేశ్వరరావు మాట్లాడుతూ రైతులకు తాము అందజేసిన వస్త్రాలను తప్పనిసరిగా ధరించాలని కోరారు.అంతేకాకుండా పురుగు మందుల పిచికారి విధానంలోని మెలకువలను మరియు సురక్షిత వాడకం విధానాన్ని వారికి వివరించారు. ఎస్సీ-ఎస్టీ నిధుల వినియోగ సమన్వయకర్త, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కే.సుశీల మనదేశంలో చాలా ప్రదేశాల్లో రైతులు సరైనటువంటి జాగ్రత్తలు తీసుకోకపోవడం వలన పురుగుమందుల విష ప్రభావానికి గురై అస్వస్థతకు గురవుతున్నారని కొందరు రైతులు విలువైన తమ ప్రాణాలను సైతం కోల్పోతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. శిక్షణ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ డాక్టర్ బి.రత్న కుమారి, అసిస్టెంట్ ప్రొఫెసర్ రైతులకు పురుగుమందులు వాడే వివిధ పద్ధతులను గురించి తెలిపారు. సూదివారిపాలెం, కొణికి, హనుమాన్ పాలెం, పూసపూడి, ఇడుపలపాడు, అంబటివారిపాలెం మరియు ఇంకొల్లు గ్రామానికి చెందిన 30 మంది రైతులు శిక్షణ పొందిన అనంతరం వారికి వ్యవసాయ క్షేత్రంలో పురుగుమందుల పిచికారీ చేసే విధానాలను ప్రదర్శించి చూపారు. ఈ కార్యక్రమంలో కీటక విభాగ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# మిథున్‌రెడ్డి అభ్యర్థనను తిరస్కరించిన హైకోర్టు



**అమరావతి-నవభూమి** :మద్యం కుంభకోణం కేసులో అరెస్టు నుంచి రక్షణ కల్పించాలని వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డి చేసిన అభ్యర్థనను హైకోర్టు తోసిపుచ్చింది. ఈ వ్యవహారంపై పూర్తి వివరాలు సమర్పించాలని సీఐడీని ఆదేశిస్తూ విచారణను సోమవారానికి వాయిదా వేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ టి.మల్లికార్జునరావు గురువారం ఉత్తర్వులు ఇచ్చారు. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది టి.నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపించారు. పిటిషనర్ పార్లమెంట్ సమావేశాలకు హాజరుకావాల్సి ఉందని, ఆయన్ను ఏ నిమిషంలోనైనా సీఐడీ పోలీసులు అరెస్టు చేసే ప్రమాదం ఉందని, మధ్యంతర ముందస్తు బెయిల్ ఇవ్వాలని అభ్యర్థించారు.

మద్యం కుంభకోణం కేసులో అరెస్టు నుంచి రక్షణ కల్పించాలని వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డి చేసిన అభ్యర్థనను హైకోర్టు తోసిపుచ్చింది. ఈ వ్యవహారంపై పూర్తి వివరాలు సమర్పించాలని సీఐడీని ఆదేశిస్తూ విచారణను సోమవారానికి వాయిదా వేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ టి.మల్లికార్జునరావు గురువారం ఉత్తర్వులు ఇచ్చారు. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది టి.నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపించారు. పిటిషనర్ పార్లమెంట్ సమావేశాలకు హాజరుకావాల్సి ఉందని, ఆయన్ను ఏ నిమిషంలోనైనా సీఐడీ పోలీసులు అరెస్టు చేసే ప్రమాదం ఉందని, మధ్యంతర ముందస్తు బెయిల్ ఇవ్వాలని అభ్యర్థించారు. వివరాలు సమర్పించేందుకు సమయం ఇవ్వాలని, విచారణను వాయిదా వేయాలని సీఐడీ తరఫున పీపీ మెండ లక్ష్మీనారాయణ కోరారు. అందుకు అంగీకరించిన న్యాయమూర్తి విచారణను సోమవారానికి వాయిదా వేశారు.


## కుక్కల స్వైర విహారం



**బాపట్ల-నవభూమి** : బాపట్ల పట్టణంలోని 33 వ వార్డు చంగల్రాయుడు తోటలో వీధి కుక్కల స్వైర విహారం వలన ప్రజలు భయాందోళన గురవుతున్నారు. అంతేకాకుండా రాత్రి సమయాలలో వీధి దీపాలు వెలగక నానా అవస్థలు పడుతున్నారు. పారిశుద్ధ్య కార్మికులు సరిగ్గా వారి విధులు నిర్వహించకుండా చెత్తను శుభ్రం చేయకుండా అలాగే ఉండడం వలన చెత్త పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతుంది. ఈ చెత్త కుప్పంలో నుండి పాములు తేళ్లు చేరుకుని బయటకు రావడంతో అక్కడ నివాసం ఉండేటువంటి ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. మున్సిపల్ కమిషనర్ వారు వీలైనంత త్వరగా ఈ సమస్యలను పరిష్కరించాలని పట్టణ ప్రజలు కోరుచున్నారు

## నిరంతరం నిఘా వ్యవస్థను పటిష్టం చేసిన బాపట్ల పట్టణ సీఐ రాంబాబు





**బాపట్ల - నవభూమి** :బాపట్ల పట్టణంలోని జమ్ములపాలెం బ్రిడ్జి మెట్లు వద్ద సీసీ కెమెరా ఏర్పాటు చేసి ప్రత్యేక లైట్లు ఏర్పాటు చేసి నిరంతరం నిఘా వ్యవస్థను పటిష్టం చేసిన బాపట్ల పట్టణ సీఐ రాంబాబు... ఇటీవల జమ్ములపాలెం బ్రిడ్జి మెట్లు వద్ద కొందరు యువకులు మత్తు పదార్థాలను ఇంజెక్షన్ రూపంలో శరీరంలోకి ఎక్కించుకుంటున్న దృశ్యాలను వెలుగు చూసాం. వీటిపై స్పందించిన పట్టణ సిఐ రాంబాబు తక్షణమే ఆ ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిఘాను మరింత పెంచారు. మత్తుమందు సేవించే వారిని గుర్తించి అటువంటి వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు విక్రయాలు జరిపే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## బాపట్లగూడ్స్ వ్యాగన్ నిలుపుదల






**బాపట్ల - నవభూమి** :బాపట్ల రైల్వేస్టేషన్ లో గురువారం మంజూరు చేసిన సందర్భంగా బాపట్ల రైల్వేస్టేషన్ లో గూడ్స్ వ్యాగన్ ఎగుమతులు, దిగుమతులు రవాణాను జెండా ఊపి ప్రారంభించిన బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి ,బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ,బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు . ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ గ్లోరియా , బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి ,ఎం.ఆర్.ఓ. షేక్.సలీమా ,బాపట్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు రావు , రైల్వే సిబ్బంది మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వెనుకబడిన కుటుంబాలకు చేయూత

**శ్రీకాకుళం-నవభూమి** :వెనుకబడిన కుటుంబాలకు చేయూతనిచ్చేందుకు పబ్లి క్, ప్రవేట్, పీపుల్ పార్ట్‌నర్ షిప్ (పీ-4) అనే వినూ త్న కార్యక్రమాన్ని ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని క లెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. కలెక్ట రేట్‌లో బుధవారం సాయంత్రం పీ-4 కార్యక్రమంపై జరిగిన అభిప్రాయ సేకరణ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రవాసాంధ్రుల సంపన్న కుటుంబాలను భాగస్వాములను చేసి, వారి సహకారంతో వెనుకబడిన కుటుంబాలను ఆదుకోవ దం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, సీపీవో ప్రసన్నలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, పలు పరిశ్రమల ప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు.




# ప్రజలకు వడగల్పులు అవగాహన కల్పించాలి



**బాపట్ల - నవభూమి** : పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వడగల్పులపై మందస్తుగా తీసుకోవలసిన చర్యల పై ప్రజలకు అధికారులు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. వడగల్పులపై తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రణాళికపై అధికారులతో గురువారం ఆయన స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు.ఎండ తీవ్రత పెరుగుతున్న తరుణంలో ప్రతి మండల కేంద్రాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పట్టణ ప్రాంతాలలో అధికంగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. బస్టాండ్, రైల్వే స్టేషన్లు, ఆటో స్టాండ్లు, పబ్లిక్ ప్రాంతాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ చెప్పారు. బస్టాప్, పబ్లిక్ ప్రాంతాలలో నీడ ఉండేలా పందిరి వంటివి ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకం పనులు జరిగే ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తాగునీరు, షామ్యానాలు వంటివి ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఉదయం 12 గంటల నుంచి సాయంత్రం మూడు గంటల లోగా ఎవరు ఎండకు తిరగరాదన్నారు. అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగులు వినియోగించాలన్నారు. ఒదులుగా ఉండే కాటన్ దుస్తులే ధరించాలన్నారు. వడదెబ్బ తగిలిన వారికి తక్షణమే గ్లూకోజ్ వంటివి ఇవ్వాలని, తడిగుడతో తుడవాలని, తదుపరి పండ్ల రసాలు, మజ్జిగ వంటి పదార్థాలు తీసుకోవాలన్నారు. ఈ విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా ఆస్పత్రిలో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, ఫ్లూయడ్స్ సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. వడదెబ్బ తగిలిన వారికి తక్షణమే వైద్యం అందించేలా వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వేసవిలో ద్రవపదార్థాలు అధికంగా తీసుకోవాలనే విషయాలను ఆరోగ్య కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేయాల్సి ఉందని ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ రాయితీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి







**బాపట్ల - నవభూమి** : కులవృత్తిదారులు ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం ఇస్తున్న రాయితీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు పేర్కొన్నారు. కలెక్టరేట్ గ్రీవిన్స్ హాలులో బిసి కుల వృత్తుదారుల తో గురువారం ఆధరణ పథకం ఫేస్ -3 రాయితీ రుణాల మంజూరు పై అవగాహన సదస్సును బీసీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వరరావు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం ఉపాధితో ఆర్థిక స్వలాభం కోసం రూ. లక్ష వరకు రాయితీ రుణాలను ప్రభుత్వం మంజూరు చేస్తుందని వివరించారు. ఈ రుణాలను అర్హులైన వారు రుణం మొత్తంలో 10 శాతం ముందుగా డిడి చెల్లించాల్సి ఉంటుందన్నారు. 10% డిడి చెల్లించిన వారికి మిగిలిన 90 శాతం ప్రభుత్వము ఆర్థిక సహాయాన్ని జత చేసి ఆయా కులవృత్తుదారులకు రుణ సదుపాయాన్ని కల్పిస్తారన్నారు. ప్రభుత్వం సూచించిన పనిముట్ల కాకుండా కులవృత్తులకు అవసరమైన వాటిని అందించేందుకు ఆర్థిక వెసులు బాటును అందజేస్తున్నామని ఈడీ తెలిపారు. ఆయా కులాల నాయకులు తెలిపిన అభిప్రాయాలను సేకరించారు. కార్యక్రమంలో ఆయా కులాల నాయకులైన వెంకటేశ్వర్ల, చేజర్ల సతీష్, శ్రీనివాసరాజు, మారం రవికుమార్, జొన్నాదుల వెంకటేశ్వర్లు ,పిన్నిబోయిన వెంకటేశ్వర్లు తదితరులు వారి అభిప్రాయాలను తెలియపరిచారు. అగ్నికుల క్షత్రియుల కార్పొరేషన్ డైరెక్టర్లు ముమ్మిడి రామకృష్ణ, వి. వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ బీసీల అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. బీసీల అభ్యున్నతి కోసం ఈ ఏడాది రాష్ట్ర బడ్జెట్లో రూ.47 వేల కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. బీసీ సంక్షేమం సంఘం జిల్లా ఇన్చార్జి అధ్యక్షులు బాపట్ల రవి కుమార్ మాట్లాడుతూ ఇస్తున్న రుణాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలన్నారు.

# మోసపోతున్న కొనుగోలుదారులు



**సోంపేట-నవభూమి** నిబంధనలు తుంగలో తొక్కి మండలంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం యథేచ్ఛగా సాగిపోతుంది. కనీస నిబంధనలు కూడా పట్టించుకోవడం లేదు. వ్యవసాయ భూములు కొనుగోలు చేసి ఏంచాక్కా వెంచర్లగా మార్చేసి దోచుకుంటున్నారు. ప్రభుత్వం నుంచి అన్నిరకాల అనుమ తులు తీసుకోవాల్సి ఉన్నా.. సోంపేటలో మాత్రం అమలు కావడం లేదు. వెంచర్లను డివిజనల్ అధికారి, తహసీల్దార్ కలసి పరిశీలన చేసి సదరు భూ హక్కులు సక్రమంగా ఉన్నాయో లేదో నిర్ధాణ చేసి అందు కు అనుమతులు ఇవ్వాలి. వ్యవసాయ భూములను వ్యవ సాయేతర భూముల్లోకి మార్పులు చేసుకోవాలి. దీనికోసం స్థల బదలాయింపు చార్జీలను చలానా రూపంలో వసూలు చేయాల్సి ఉంటుంది. అనంతరం వివిధ శాఖల అధికారుల అనుమతులు వచ్చాక స్థలంపై రహదారులు నిర్మించాల్సి ఉంటుంది. అయితే పట్టణానికి సమీపాన కవిటి వెళ్లే రోడు కు ఆనుకొని ఉన్న సుమారు నాలుగు ఎకరాల స్థలంలో ఎటువంటి అనుమతులు లేకుండానే లే ఔట్ వేసినట్టు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంలో రెవెన్యూ అధికారులు కన్నెత్తి చూడలేదన్న ఆరోపణలు వినిపిస్తు న్నాయి. అంతేకాకుండా గతంలో జిరాయితీ భూమి అయి నప్పటికీ ప్రసుత్తం ఈ స్థలం నిషేధిత భూముల (22ఏ) జాబితాలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇదేమీ కొనుగోలుదా రులకు చెప్పకుండా మసిపూసి మారేడుకాయ చేస్తూ విక్ర యాలు చేసుకుంటున్నారు. భవిష్యత్తులో కొనుగోలు దారులు ఇబ్బందులు పడాల్సి వస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.చర్యలకు ఆదేశించాంకవిటి రోడ్డులోని వెంచర్‌కు సంబంధించి భూ బదాలయింపు కోసం దరఖాస్తు వచ్చింది. పరిశీలించాగా అందులో కొంత భూమి నిషేధిత జాబితాలో ఉంది. ఈ విషయాన్ని భూ యజమానులకు తెలిపాం. అయినా అనుమతులు లేకుండా భూమిని అభివృద్ధి చేసిన విషయం తన దృష్టికి వచ్చింది. ఈ విషయమై చర్యలకు ఈవోని ఆదేశించాం.లే ఔట్‌ను తొలగిస్తాంకవిటి రోడ్డులో ఎటువంటి అనుమతు లు లేకుండా రియల్ ఎస్టేట్ వెంచర్ వే స్తున్నట్టు తన దృష్టికి వచ్చింది. రెవెన్యూ అధికారులతో కలసి పరిశీలించి తొలగిస్తాం.అనుమతులు లేకుండా వేసిన వెంచర్‌రాత్రికి రాత్రే నిర్మాణాలు నిబంధనలకు తిలోదకాలు ఆమదాలవలస, మార్చి 19(ఆంధ్రజ్యోతి): స్థానిక పు రపాలక సంఘ పరిధిలో ఎటువంటి అనుమతులు లేకుం డా రాత్రికి రాత్రే ఇష్టారాజ్యంగా నిర్మాణాలు జరుపుతు న్నారు. వీఎల్‌టీ, నాలా కట్టకుండా వ్యవసాయ భూముల ను కమర్షియల్ స్థలాలుగా మార్చేస్తున్నా మున్సిపల్ అధి కారులు చోద్యం చూడడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. గత ఐదేళ్ల వైసీపీ పాలనను విమర్శించే ప్రస్తుత అధికార పార్టీ నాయకులు ఈ అక్రమ నిర్మాణాలపై స్పందించక పోవడంపై సర్వాత్రా చర్చించుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే.. పురపాలక సంఘం ఒకటో వార్డు పార్వతీశంపేట పరిధిలో ఉన్న 22 సెంట్లు స్థలంలో ఒక వ్యక్తి ఔట్ లెట్ టైల్స్ వ్యాపారం పేరుతో గతంలో ఒక నిర్మాణాన్ని చేపట్టా రు. ప్రస్తుతం దాని వెనుక భాగంలో సుమారు ఎనిమిది సెంట్లు విస్తీర్ణంలో ఎటువంటి అనుమతులు తీసుకోకుం డా పక్కాగా నిర్మాణాలు ప్రారంభించారు. స్థానికులు స మాచారం మేరకు మున్సిపల్ అధికారులు సదరు వ్యక్తికి నోటీసు జారీ చేశారు. అయితే అధికార పార్టీ నాయకుల అండదండలు పుష్కలంగా ఉన్న ఆ వ్యక్తి ఆ నోటీసులకు పట్టించుకోలేదు. సామాన్యులపై కొరఢా ఝుళిపించే ము న్సిపల్ అధికారులకు ఈ వ్యవహారం పట్టకపోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని పలువురు కోరుతున్నారు.చర్యలు తీసుకుంటాంపార్వతీశంపేట సర్వే నెంబరు 53లో నిర్మాణం చేపడుతున్న వ్యక్తికి ఇప్పటికే ఒకసారి నోటీసు జారీ చేశాం. రెండోసారి నోటీసు ఇవ్వడానికి సిద్ధం చేశాం. ప్రస్తుతం మున్సిపల్ కమిషనర్ సెలవులో ఉండడం వల్ల ఇవ్వలేకపోయామన్నారు.

# పిచ్చుకా.. ఎక్కడున్నావ్?



**హరిపురం-నవభూమి** : పల్లెల పేరు చెబితే పచ్చని పైరులే కాదు... కిచకిచమంటూ మన చుట్టూ తిరుగుతూ సందడి చేసే ఓ బుజ్జి పిట్ట కూడా గుర్తుకు వస్తుంది. ఒకప్పుడు మన జీవనంలో భాగమై... ప్రస్తుతం అంతరించిపోయే జాతుల్లో చేరి... మనుగడ కోసం పోరాడుతున్న ఆ బుజ్జి పిట్ట పేరు పిచ్చుక. పిచ్చుకలు చిన్నగా.. బొద్దుగా.. ఊదారంగులో.. పింఛంలాంటి తోకతో.. ఒకనాడు పంటచేలల్లో.. పల్లెముంగిళ్లలో...ధాన్యపు రాశుల మధ్య సందడి చేసేవి. ఇళ్ల ముంగిట గింజలు తింటూ.. గుంపులుగా ఉండే పిచ్చుకలు ఏదో అలికిడి అయితే చాలు తుర్రుమని ఎగిరే దృశ్యాలు చూడముచ్చటగా ఉండేవి. ఇప్పుడు పచ్చని చెట్ల స్థానాన్ని కాంక్రీట్ వనాలు ఆక్రమించాయి. ఇవి పక్షుల మనుగడను ప్రమాదంలో పడేస్తున్నాయి. ఆహారంతో పాటు ఆవాసాలు కరువై ఇప్పటికే ఎన్నో పక్షి జాతులు అంతరించిపోయాయి. ఇంటి పక్షిగా పేరొందిన పిచ్చుకలదీ ప్రస్తుతం అదే పరిస్థితి. మన సాంకేతిక పరిజ్ఞానం నుంచి వస్తున్న రేడియేషన్... మనం సృష్టిస్తున్న కాలుష్యంతో పోరాడే శక్తి లేని ఈ చిట్టి పక్షులు చల్లని ప్రదేశాలకు వలస వెళ్లడమే కాకుండా.. ప్రాణాలూ పోగొట్టుకుంటున్నాయి. ఉండేందుకు కాస్త చోటు, తినేందుకు ఆహారం.. తాగేందుకు నీరు అందుబాటులో ఉంచితే ఈ జాతిని కొన్నాళ్లయినా కాపాడుకోవచ్చు. పిచ్చుకలు అన్యోన్యతకు.. ఆదర్శానికి మారుపేరుగా నిలవటంతోపాటు రైతుల నేస్తాలుగా.. మనిషితో మమేకమవటంతో దీన్ని గుర్తించిన ప్రపంచ దేశాలు ఏటా మార్చి 20న 'ప్రపంచ పిచ్చుకల దినోత్సవాన్ని' నిర్వహిస్తున్నాయి. వీటి ప్రాధాన్యాన్ని గుర్తించిన భారత ప్రభుత్వం తపాలా బిళ్లను విడుదల చేసింది.మానవ జీవన శైలిలో వచ్చిన సమూల మార్పే పిచ్చుకపై బ్రహ్మాస్త్రంగా పరిణమించింది. శరవేగంగా జరుగుతున్న పట్టణీకరణ, అంతరిస్తున్న పచ్చదనం, పూరిళ్లు, రసాయనాలతో కలగలిసిన పండ్లు, ఆహార ?ధాన్యాలపై పురుగు మందుల పిచికారీ వంటివి వీటికి ముప్పు కలిగి స్తున్నాయి. ఇక సెల్ టవర్ల నుంచి వెలువడుతున్న రేడియేషన్. అయస్కాంత తరంగాలు వాటి ఉనికికే ముప్పుగా మారాయి. పూరిళ్లలో పిచ్చుకలకు ఆహారంగా వేలాడదీసే వరికంకులు లేక, పంటలు పండక.. నివాస స్థలాలే కరువవుతున్నాయి. దీంతో ఇవి ప్రస్తుతం గ్రామాల్లో సైతం సరిగా కనిపించడం లేదు. పట్టణ ప్రాంతాల్లో వాహనాల కాలుష్యం, చెట్లు లేకపోవడం, అపార్ట్‌మెంట్లు వెలుస్తుండటంతో పిచ్చుకల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది.గూడంటే గూడూ కాదు..గిజిగాడు(పిచ్చుక) గూడు ప్రత్యేకమైనది.

## పనితీరు మెరుగుపర్చుకోకుంటే తొలగిస్తాం



**పలాస-నవభూమి** : ఉపాధి హామీ పథకం నిర్వ హణలో ఫీల్డ్ అసిస్టెంట్లు పనితీరు మెరుగుపరచుకోవాలని లేకుంటే విధుల నుంచి తొలగించడం జరుగుతుందని డ్వామా పీడీ బి.సుధాకరరావు హెచ్చరించారు. పలాస ఉపాధి హామీ కార్యాలయ ఆవరణలో బుధవారం సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో జరుగుతున్న పనుల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు అలసత్వం వహిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, గ్రామాల్లో 90 శాతం వేతనదారులకు పనులు కల్పించకుంటే బాధ్యులైన వారిపై చర్యలు తప్పవ న్నారు. కార్యక్రమంలో ఏపీడీలు రాధ, చల్లా శ్రీనివాసరెడ్డి, డీవీవో స్వరూపారాణి, ఏపీవో శంకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.బాధ్యతగా పనిచేస్తారా? జీతాలు ఆపేయాలా?బాధ్యతగా పనిచేస్తారా లేకుంటే జీతాలు ఆపేయాలా అని డ్వామా పీడీ బి.సుధాకరరరావు మండల అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ఎంపీ డీవో కార్యాలయంలో బు?దవారం ఉపాధి సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా అనేక పంచాయతీల్లో జరిగిన ఉపాధి పనుల తీరుపై పీడీ అసహనం వ్యక్తం చేశారు. వేతనదారుల సంతకాలు గాని, వేలిముద్రలు గాని లేకుండానే చాలా చోట్ల మస్టర్లు వేయడంపై అధికారులను ప్రశ్నించారు. అక్రమాలకు పాల్పడిన వారి నుంచి రూ.64,446 రికవరీ, 38,500 జరిమానా విధించారు. ఎంపీడీవో తిరుమలరావు, ఏపీవో జి.ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

## భార్య హత్య కేసులో భర్త అరెస్టు



**ఎచ్చెర్ల-నవభూమి** : సంతసీతారాంపురం గ్రామంలో ఈ నెల 17వ తేదీ రాత్రి భార్యను హత్య చేసిన ఘటనలో భర్తను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇందుకు సంబంధించిన వివరాలను బుధవారం ఎచ్చెర్ల పోలీసు స్టేషన్‌లో జేఆర్‌పురం సీఐ ఎం.అవతారం విలేకరులకు వెల్లడించారు. గాలి అప్పలరెడ్డి, నాగమ్మలకు 22 ఏళ్ల కిందట వివాహమైందని, కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. వీరికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. భార్యా భర్తలు ఇద్దరూ ఎప్పుడులాగే సోమవారం రణస్థలం మండలం కొవ్వాడ గ్రామంలో సరుగుడు, నీలగిరి తోటలు నరికే పని పూర్తిచేసుకుని రాత్రి 7.30 గంటలకు ఇంటికి చేరుకు న్నారు. మద్యం తాగే అలవాటు ఉన్న అప్పలరెడ్డి ఆ రోజు కూడా అదే మత్తు లో భార్యతో గొడవపడ్డాడు. ఈ క్రమంలో ఆయన విచక్షణ కోల్పోయి ఇంట్లో ఉన్న కత్తితో భార్యపై దాడిచేసి హతమార్చాడు. ఆ తర్వాత తానే హత్య చేసినట్టు వీఆర్వో ఎదుట లొంగిపోయాడు. కుమారుడు త్రినాథ్ ఇచ్చిన ఫిర్యా దు మేరకు కేసు నమోదు చేశామన్నారు. ఎస్ఐలు వి.సందీప్‌కుమార్, కృష్ణ పాల్గొన్నారు.

## 'సూర్యఘర్'తో విద్యుత్‌బిల్లుల ఆదా




**దివాన్‌చెరువు-నవభూమి** :ఇంటి పైకప్పుపై సౌరఫలకాలను ఏర్పాటుచేసుకోవడం ద్వారా విద్యుత్‌బిల్లులను తగ్గించుకునేందుకు ప్రధాన మంత్రి సూర్యఘర్ యోజన పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని ఏపీఈపీడీసీఎల్ రాజమహేంద్రవరం రూరల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దాట్ల శ్రీధర్‌వర్మ అన్నారు. ఈ మేరకు బుధవారం నిర్వహించిన అవగాహన ర్యాలీని ఎస్ఈ తిలక్‌కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం శ్రీధర్‌వర్మ మాట్లాడుతూ ఒక కిలో వాట్ సోలార్ రూఫ్ టాప్‌కు రూ.30 వేలు, రెండు కిలోవాట్లకు రూ.60 వేలు, మూడు కిలోవాట్లకు రూ.78 వేలు వరకూ రాయితీ ఇస్తారన్నారు. మిగులు విద్యుత్ ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చునని చెప్పారు. కాగా రైతులు పంట పొలాల్లో సౌరప్లాంట్ ఏర్పాటు చేసుకునేందుకు అమలు చేస్తున్న పీఎం కుసుమ్ పథకం కింద రాజానగరం మండలం కలవచర్లలో 2 మెగావాట్ల ప్లాంటు ఏర్పాటుకు టెండర్లు పిలిచామన్నారు. గృహవినియోగదారులు 50శాతం రాయితీతో తమ విద్యుత్ అదనపు లోడ్ ను క్రమబద్ధీకరించుకునేందుకు అవకాశం కల్పించారన్నారు. కార్యక్రమంలో ఈఈ(టెక్నికల్) ఎం.రవికుమార్, డీఈఈ పి.సన్యాసిరావు, ఏఈఈ వీఎన్ సుధాకర్,దివాన్‌చెరువు శ్రీలక్ష్మీగణపతి ఆటోయూనియన్ అధ్యక్షుడు దేశాల శ్రీనివాసరావు, సామాజిక కార్యకర్త సూరారపు డేవిడ్‌రాజు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో లారీ డ్రైవర్ వీరంగం

**కరప-నవభూమి** : కాకినాడ జిల్లా కరప మండలం వేళంగిలో బుధవారం మధ్యాహ్నం మద్యం మత్తులో ఒక లారీ డ్రైవర్ వీరంగం సృష్టించాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. రామచంద్రపురం నుం చి కాకినాడ వైపు వెళ్తున్న లారీ వేళంగి వచ్చేసరికి అదుపు తప్పింది. స్థానిక నిత్యానందపురం సెంటర్ మలుపు తిరిగాక రోడ్డు పక్కన నిల్చున్న ఒక మహిళను, ఆగి ఉన్న ఆటోను, బజ్జీల బండిని లారీ డ్రైవర్ ఢీకొట్టి ఆగకుండా వెళ్లిపోయే ప్రయత్నం చేశా డు. స్థానికులు వెంటపడి పట్టుకోగా డ్రైవర్ పూటుగా మద్యం తాగి మాట్లాడలేని స్థితిలో ఉన్నాడు.